




ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక








ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:247 శుక్రవారం ,31-10-2025 పేజీలు : 8 వెల: 3/-




LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only


### యువతకు ఉద్యోగాల గేట్ వేగా

# 'నైపుణ్యం' పోర్టల్





- ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు
- నైపుణ్యాభివృద్ధితో పాటు ఉన్నత విద్యకు సహకారం
- శిక్షణ పూర్తయితే స్కిల్ టెస్టింగ్, ధృవపత్రాల జారీ
- ఆర్టీఐహెచ్‌తో విద్యార్థుల ఆవిష్కరణల అనుసంధానం
- నైపుణ్యాభివృద్ధి శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, అక్టోబర్ 30 లక్ష్యం న్యూస్ :-**

: యువతకు నైపుణ్య శిక్షణ ఇస్తూనే, వారి ఉన్నత విద్యకు సహకరించేలా ప్రభుత్వం అండగా నిలుస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూసే వారి కోసం రూపొందించిన 'నైపుణ్యం' పోర్టల్ ఉద్యోగాల గేట్ వేగా ఉండాలని అధికారులకు సూచించారు. 2029 కల్లా 20 లక్షలు ఉద్యోగాలు అందించాలన్న ప్రభుత్వ సంకల్పాన్ని సాకారం చేసేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి అన్నారు. ఇకపై ప్రతీ నెలా, ప్రతీ నియోజకవర్గంలో జాబ్ మేళాలు నిర్వహించాలని అధికారులను సీఎం ఆదేశించారు. నవంబర్‌లో జరిగే భాగస్వామ్య సదస్సులోగా 'నైపుణ్యం' పోర్టల్ ప్రారంభించి, అందుబాటులోకి తీసుకురావాలని సీఎం సూచించారు. నైపుణ్యాభివృద్ధి శిక్షణ పొందిన వారికి ఇక నుంచి అధికారికంగా ధ్రువపత్రాలు జారీ చేయాలన్నారు. గురువారం సచివాలయంలో నైపుణ్యాభివృద్ధి శిక్షణపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌తో పాటు ఆ శాఖ ఉన్నతాధికారులు సమీక్షకు హాజరయ్యారు. నైపుణ్యం పోర్టల్, జాబ్ డ్యాష్ బోర్డ్, వివిధ కోర్సులు, ఉద్యోగావకాశాలు తదితర అంశాల గురించి సమీక్షలో చర్చించారు.

#### క్లస్టర్ల ఆధారంగా నైపుణ్య శిక్షణ : లోకేష్

క్లస్టర్ బేస్డ్ అప్రోచ్ ద్వారా నైపుణ్యాలను పెంచేలా ప్రయత్నిస్తున్నామని... స్పేస్, ఆక్వా, క్వాంటం లాంటి రంగాల్లో సంస్థలు, పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య శిక్షణ అందించేలా కార్యాచరణ చేపట్టినట్టు మంత్రి లోకేష్ ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తం 15 క్లస్టర్ల ద్వారా పరిశ్రమలకు మానవ వనరుల్ని అందించాలన్న లక్ష్యంతో పని చేస్తున్నామని సీఎంకు వివరించారు. ఈ విధానంపై ఆస్ట్రేలియాలో అధ్యయనం చేసి అమలు చేస్తున్నామన్నారు. దేశ విదేశాల్లో ఉద్యోగాలు ఎక్కడ లభిస్తున్నాయో అందరికీ తెలిసేలా నైపుణ్య పోర్టల్ అభివృద్ధి చేయడమే కాకుండా... నైపుణ్య కల్పనలో దేశ, విదేశాలకు చెందిన సంస్థలను సంప్రదించాలని అధికారులకు ముఖ్యమంత్రి నిర్దేశించారు. విశ్వవిద్యాలయాలు, జాతీయ-అంతర్జాతీయ విద్యా సంస్థలతో భాగస్వామ్యాలు ఏర్పాటు చేసుకుంటే ఎక్కువ ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రభుత్వం నుంచి ఏ లబ్ది పొందకుండా నిరుద్యోగులుగా ఉన్నవారికి ప్రయోజనం చేకూర్చేలా నైపుణ్యం పోర్టల్ తీర్చిద్దాలన్నారు. అభ్యర్థులు ఏ రంగంలో తమకు ఉద్యోగం, ఉపాధి కావాలని కోరుకుంటున్నారో... ఆ అవకాశాన్ని పొందేలే వివరాలు పోర్టల్‌లో పొందుపరచాలని సీఎం సూచించారు.

#### అన్ని శాఖలు, విభాగాల డేటా అనుసంధానం

ఇప్పటివరకు రాష్ట్రంలో నిర్వహించిన జాబ్ మేళాల ద్వారా 1,44,000 మందికి ఉద్యోగాలు లభించాయని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. నైపుణ్యం పోర్టల్ నుంచి ఏఐ ద్వారా అభ్యర్థులు తమ రెజ్యూమ్ రూపొందించుకునే వెసులుబాటు కల్పించినట్టు వెల్లడించారు. వాట్సప్ ద్వారా ఉద్యోగావకాశాల గురించి సమాచారం ఎప్పటికప్పుడు అందిస్తామని చెప్పారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సంబంధించి అన్ని శాఖలు, విభాగాల డేటా బేస్ సమీకృతం చేసి నిజమైన నిరుద్యోగులను గుర్తిస్తున్నామని అధికారులు వివరించారు. ఎక్కడ, ఏ రంగంలో శిక్షణ అందిస్తున్నాం, జాబ్ మేళాలు ఏ ప్రాంతంలో నిర్వహిస్తున్నాం, ఏయే సంస్థల్లో ఎలాంటి ఉద్యోగ ఖాళీలు ఉన్నాయనే దానిపై పోర్టల్ నుంచి అభ్యర్థులకు సమాచారం అందేలా తీర్చిదిద్దామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఉద్యోగార్థులు ఇంటర్వ్యూలకు సిద్ధమయ్యేలా ఏఐ సిమ్యులేటర్ సైతం నైపుణ్యం పోర్టల్‌లో అందుబాటులో ఉందన్నారు.


#### విదేశీ భాషల్ని నేర్చుకునేలా శిక్షణ

'పోర్టల్‌లో ఐటీఐలు, పాలిటెక్నిక్‌లు, ఇంజినీరింగ్ కళాశాలలు, యూనివర్సిటీలు, వివిధ విద్యా సంస్థలతో పరిశ్రమలు, సంస్థలను అనుసంధానించాలి. విద్యా సంస్థలకు ఫ్యూచర్ ట్రెండ్స్ తెలిసేలా చేయాలి. ప్లేస్మెంట్ వివరాలనూ ట్రాకింగ్ చేసేలా ఉండాలి. స్కిల్ టెస్టింగ్‌కు కూడా అవకాశం కల్పించాలి. పాఠశాల స్థాయిలో విద్యార్థుల నూతన ఆవిష్కరణలను మరింత ఉన్నతీకరించేలా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్‌తో అనుసంధానించాలి. విదేశాల్లో ఉద్యాగావకాశాలు సులభంగా పొందేందుకు వీలుగా ఆయా దేశాల స్థానిక భాషలను నేర్చుకునేలా శిక్షణ అందించాలి. ఏపీ ఎన్ఆర్టీ ద్వారా ఉద్యోగ సమాచారం పొందేలా చూడాలి. నైపుణ్యం పోర్టల్ ద్వారా ఏపీలో యువత అందరికీ ఏ రంగంలో నైపుణ్యం కావాలో దానికి సంబంధించిన శిక్షణ... అలాగా ప్రస్తుతమున్న సామర్థ్యాన్ని మెరుగుపరుచుకునేలా పున:శిక్షణ, ఉత్తమ శిక్షణ అందించాలి.' అని ముఖ్యమంత్రి అధికారులకు నిర్దేశించారు.

### సమష్టి కృషి, టెక్నాలజీ సాయంతో

# తుపాను నష్టం తగ్గించాం

- ప్రకృతి విపత్తులను ఎదుర్కొనే అంశంలో ప్రభుత్వం అనుసరించిన విధానం ఒక మాన్యువల్
- క్షేత్రస్థాయిలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ప్రజాప్రతినిధులు పర్యటించారు
- గ్రామస్థాయి సిబ్బంది నుంచి ప్రధాన కార్యదర్శి వరకు నిరంతరంగా పని చేశారు
- రూ.5,265 కోట్ల మేర తుపాను నష్టం అనేది ప్రాథమిక అంచనా
- తుఫాన్ ప్రభావం, టెక్నాలజీ సాయంతో నష్ట నివారణపై సీఎం చంద్రబాబు మీడియా సమావేశం




**అమరావతి, అక్టోబరు 30: లక్ష్యం న్యూస్ :-**

మొంథా తుపాను వల్ల రాష్ట్రానికి రూ.5,265 కోట్ల మేర నష్టం వాటిల్లినట్టు ప్రాథమికంగా అంచనాకు వచ్చామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. శాటిలైట్ చిత్రాలు, డ్రోన్లు, సీసీ కెమెరాల లాంటి సాంకేతికత వినియోగించి ఈ ప్రాథమిక నష్ట అంచనాలను రూపొందించామని వెల్లడించారు. మొంథా తుపాను ప్రభావంతో కలిగిన నష్టాన్ని కూడా టెక్నాలజీ సాయంతోనే తగ్గించినట్టు సీఎం స్పష్టం చేశారు. బుధవారం సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించిన సీఎం.. రాష్ట్రంపై తుపాను ప్రభావం, టెక్నాలజీ సాయంతో నష్ట నివారణ అంశాలపై విలేఖరులకు వివరించారు. వ్యవసాయ పంటలకు రూ.829 కోట్లు, ఉద్యాన రంగంలో రూ.39 కోట్లు, సెరీకల్చర్ రూ.65 కోట్లు, ఆక్వా రంగంలో రూ.1,270 కోట్లు, ఆర్అండ్ బీకి రూ.2,079 కోట్లు, మున్సిపల్ శాఖలో రూ.109 కోట్లు, జలవనరుల విభాగంలో రూ.207 కోట్లు, పంచాయితీరాజ్ రూ.8 కోట్లు, విద్యుత్ శాఖ రూ.16 కోట్లు పశుసంవర్ధక శాఖలో రూ.71 లక్షలు నష్టం వాటిల్లిందని ముఖ్యమంత్రి తెలిపారు. తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 120 పశువులు చనిపోయాయని వివరించారు.

### తుపానుపై పార్టీ నేతలతో

# వైయస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్



**తాడేపల్లి: లక్ష్యం న్యూస్ :-**

మొంథా తుపాను నేపథ్యంలో వైయస్ఆర్‌సీపీ రీజినల్ కో%-%ఆర్డినేటర్లు, పార్టీ జిల్లా అధ్యక్షులతో గురువారం ఉదయం11 గంటలకు పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి మాజీ సీఎం, వైయస్ఆర్‌సీపీ అధినేత వైయస్ జగన్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించనున్నారు. తుపాను తర్వాత జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులు, పంట నష్టం వంటి వివరాలను పార్టీ కేడర్‌ను ఆయన అడిగి తెలుసుకోనున్నారు. బాధితులకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా ఒత్తిడి తీసుకురావడంపై నాయకులకు దిశానిర్దేశం చేయనున్నారు. తుపాను ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు అండగా నిలవాలన్న వైయస్ జగన్ పిలుపు మేరుకు పార్టీ నాయకులు, శ్రేణులు క్షేత్రస్థాయిలో చురుగ్గా పనిచేశారు. శ్రీకాకుళం నుంచి తిరుపతి వరకూ జిల్లా అధ్యక్షులు, నియోజకవర్గ సమన్వయకర్తలు, పార్టీ కార్యకర్తలు తుపాను బాధితులకు బాసటగా నిలిచారు. ప్రజలను పునరావాస శిబిరాలకు తరలించడంలో, వారికి ఆహారం అందించడంలో సేవలందించారు. తుపానువల్ల దెబ్బతిన్న ప్రాంతాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి నష్టపోయిన బాధితులకు భరోసా ఇవ్వడంతో పాటు వివరాలను సేకరించారు. వాటిని వీడియో కాన్ఫరెన్స్‌లో వైయస్ జగన్‌కు వివరించనున్నారు.

# కూటమి ప్రభుత్వంపై ప్రత్యక్ష పోరాటం

**అనంతపురం :లక్ష్యం న్యూస్ :-**

కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, రైతాంగ సమస్యలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రత్యక్ష పోరుకు సిద్ధమవుతున్నట్లు వైయస్ఆర్ సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు. గురువారం వైయస్ఆర్ సీపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రబీ సీజన్ ప్రారంభమై నెల గడిచినా రైతులకు సబ్సిడీతో పప్పుశనగ విత్తనాలు పంపిణీ చేయలేని పరిస్థితి ఉందన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక విత్తనాలు, ఎరువులు కూడా సకాలంలో అందడం లేదని తెలిపారు. ఈ ప్రభుత్వం వచ్చాక రెండు ఖరీఫ్, ఒక రబీ సీజన్ ముగిసిందని.. ఇప్పుడు మరో రబీ సీజన్ ప్రారంభమైందన్నారు. ప్రతి సీజన్‌లోనూ రైతులు నిరాదరణకు గురవుతున్నారని తెలిపారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో సాగు చేసిన పంటలు వర్షాభావంతో దెబ్బతిన్నాయన్నారు. జిల్లాలో ఖరీఫ్‌లో వేరుశనగ సాధారణ సాగు 4.50 లక్షల ఎకరాలు ఉంటే 2.25 లక్షల ఎకరాల్లోనే సాగు చేసిన పరిస్థితి ఉందని తెలిపారు. ఇప్పుడు పంటకు తెగుళ్ల వ్యాపిస్తున్నాయని, ఫలితంగా దిగుబడులు కూడా రాలేని పరిస్థితి ఉందన్నారు. జిల్లాలో రబీ సీజన్‌లో పప్పుశనగ సాగు 70 వేల హెక్టార్లలో ఉంటుందని, సీజన్ ప్రారంభమై నెల రోజులు అవుతున్నా ఇంకా విత్తనాలు పంపిణీ చేయలేదన్నారు. తీరిగ్గా ఇప్పుడు రిజిస్ట్రేషన్ ప్రారంభించామని అధికారులు ప్రకటనలు చేస్తున్నారని తెలిపారు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 40 శాతం సబ్సిడీతో పప్పుశనగ విత్తనాలు అందిస్తే.. నేడు 25 శాతానికి కుదించారని తెలిపారు. గత ఏడాది జిల్లాకు 27 వేల క్వింటాళ్ల పప్పుశనగ కేటాయిస్తే ఈ ఏడాది కేవలం 14 వేల క్వింటాళ్లు మాత్రమే కేటాయించడం ఏంటని ప్రశ్నించారు. దీనిపై ఒక్క ప్రజాప్రతినిధి కూడా అడిగిన పాపానపోలేదన్నారు. ఇటీవల నిర్వహించిన డీఆర్‌సీ సమావేశంలో ప్రత్యామ్నాయ విత్తనాలు పంపిణీ చేస్తామని సాక్షాత్తూ మంత్రి పయ్యావుల కేశవ్ చెప్పినా ఇంత వరకు అతీగతీ లేదన్నారు. గిట్టుబాటు ధరలు లేకపోతే గతంతో టమోటా పంటను మాత్రమే రైతులు పారేసిన ఘటనలు చూశామని, కానీ నేడు అరటి, చీనీ, మామిడి పంటలను కూడా రోడ్డుపై పడేస్తున్నారన్నారు. మొక్కజొన్న పంట సాగు సమయంలో ధర ఉన్నా చేతికొచ్చిన సమయంలో ఉండడం లేదన్నారు. ఇటీవలి వరకు క్వింటా మొక్కజొన్న రూ.2800 ఉంటే ఇప్పుడు రూ.1800కి పడిపోయిందన్నారు. ఓ వైపు దిగుబడి రాక.. మరోవైపు గిట్టుబాటు ధర లేకపోతే రైతులు ఎలా బతుకుతారని ప్రశ్నించారు. గిట్టుబాటు ధర కోసం అధికార పార్టీకి చెందిన రాయదుర్గం ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాసే పరిస్థితి ఉందంటో ఇంతకంటే దారుణం మరొకటి ఉంటుందా? అని అన్నారు. ప్రజాప్రతినిధులు తమ ఆదాయం కోసం చేసే ఆలోచన రైతుల గురించి చేయడం లేదన్నారు. అధికారులు కూడా ప్రజాప్రతినిధుల మెప్పుపొందడం కోసం మాత్రమే పని చేస్తున్నారని మండిపడ్డారు. ఏడాదిన్నరగా రైతుల పరిస్థితి చూస్తుంటే గతంలోలా వలసలు, రైతుల బలవన్మరణాలు ఎక్కడ జరుగుతాయోనన్న ఆందోళన కలుగుతోందని ఆవేదన చెందారు. వైయస్ఆర్ సీపీ హయాంలో పంట నష్టపోతే ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ వచ్చేదని.. నేడు ఆ పరిస్థితి లేదన్నారు.



గత ఏడాదికి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ ఇప్పటికీ చెల్లించలేదని అన్నారు. వైఎస్ జగన్ హయాంలో ఉచిత పంటల బీమా అందేదని, చంద్రబాబు వచ్చాక రైతులతో ప్రీమియం కట్టించుకుంటున్నారని తెలిపారు. జిల్లాకు హెచ్ఎల్‌సీ, హంద్రీనీవా నుంచి నీరు వస్తున్నా నీటి నిర్వహణలో నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. వాటర్ మేనేజ్‌మెంట్‌లో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందిందని తెలిపారు. దీని ఫలితంగానే చాగల్లు, పీఏబీఆర్, ఎంపీఆర్ నుంచి నీరు ఏటిపాలు అవుతున్నాయన్నారు. ఇటీవల ఐబీఏ సమావేశం నిర్వహిస్తే కనీసం ఎన్ని రోజులు నీళ్లు వస్తాయి? ఏ పంటలు వేసుకోవాలో కూడా చెప్పలేదన్నారు. కేవలం గత ప్రభుత్వాన్ని విమర్శించడం కోసమే సమావేశాలు పరిమితం అవుతున్నాయని ధ్వజమెత్తారు.

### నష్టపోయిన రైతుల్లో

# భరోసా నింపిన ఉప ముఖ్యమంత్రి




- అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలో తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
- నేలకొరిగిన పంట పొలాల పరిశీలన... తుపాను ప్రభావంపై ఆరా
- మానవతా దృక్పథంతో తుపాను నష్టం అంచనాలు రూపొందించాలని అధికారులకు సూచన

**అవనిగడ్డ , లక్ష్యం న్యూస్ :-**

మోకాలు లోతు బురదలో దిగారు. అన్నదాత కష్టాన్ని విని ఓదార్చారు. తుపాను కారణంగా జరిగిన పంట నష్టాన్ని పంట పొలాల మధ్యకు వెళ్లి పరిశీలించారు. అరటి రైతుల ఆవేదన విన్నారు. మీ కష్టంలో మేమున్నామంటూ భరోసా ఇచ్చారు. గురువారం కృష్ణా జిల్లాలోని తుపాను ప్రభావిత ప్రాంతాల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటన సాగిన తీరిది. ఉదయం 11 గంటల ప్రాంతంలో అవనిగడ్డ నియోజకవర్గం పరిధిలోని మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు వచ్చిన శ్రీ పవన్ కళ్యాణ్ గారు నేరుగా కోడూరు మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో నేలకొరిగిన వరి చేల వద్దకు వెళ్లారు. రైతులతో కలసి బురద చేలోకి దిగి పడిపోయిన పంటల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పొట్ట దశలో ఉన్న వరి కంకులను పరిశీలించారు. అన్ని విధాలా ఆదుకుంటామంటూ కూటమి ప్రభుత్వం తరఫున భరోసా ఇచ్చారు.

**- పొట్ట దశలో పుట్టి ముంచింది**

కృష్ణాపురం గ్రామానికి చెందిన శ్రీ కోట రమేష్ అనే రైతుకి చెందిన అయిదు ఎకరాల వరి పంట పూర్తిగా నేలకొరిగింది. పవన్ కళ్యాణ్ పర్యటనలో భాగంగా ఆ రైతు తనకు వచ్చిన కష్టాన్ని ఆయనకు వివరించారు. ఇప్పుడిప్పుడే వరి పొట్ట పాలు పోసుకుంటున్న దశలో తుపాను రావడం వల్ల పంట పూర్తిగా నాశనం అయిందని, ఎందుకూ పనికి రాకుండా పోయిందని పవన్ కళ్యాణ్ ఎదుట వాపోయారు. మరో రెండు వారాలు ఆగితే పంట కోత దశకు వచ్చేదని తెలిపారు. ( వెంకటేశ్వరరావు, గోవాడ నాగేశ్వరరావు అనే రైతులతో మాట్లాడి నష్టం వివరాలు తెలుసుకున్నారు. నీటిలో తడిసిన ధాన్యపు గింజలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కు త్వరితగతిన పంట నష్టం నివేదికలు ఇవ్వాలని సూచించారు. నష్టపోయిన వారిలో కౌలు రైతులు కూడా ఉన్నారని, వారిని ఆదుకోవాలని పలువురు పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువచ్చారు. తుపాను కారణంగా నష్టపోయిన కౌలు రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు. అందుకనుగుణంగా నివేదికలు సిద్ధం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.

**- నేలకొరిగిన అరటి తోట పరిశీలన**

అవనిగడ్డ మండల పరిధిలోని రామచంద్రపురం సమీపంలో తుపాను ధాటికి దెబ్బతిన్న అరటి తోటను శ్రీ పవన్ కళ్యాణ్ గారు పరిశీలించారు. శ్రీ విష్ణుమూర్తి అనే రైతుకి చెందిన అరటి తోట మొంథా తుపాను సమయంలో వీచిన పెనుగాలులకు పూర్తిగా నేల మట్టం అయినట్లు తెలుసుకున్నారు. సుమారు 1400 అరటి గెలలు పనికిరాకుండా పోయాయని రైతు పవన్ కళ్యాణ్ కి వివరించారు. ఉద్యాన శాఖ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసే సమయంలో రైతులకి మేలు చేసేలా ఆలోచన చేయాలని సూచించారు. దెబ్బ తిన్న అరట తోటలో ఎంత మేర పనికొస్తుంది? తిరిగి తోట బతుకుతుందా లేదా?

### ప్రతి బాధితునికి

# ఈ ప్రభుత్వం అండగా ఉంది.

- రెవెన్యూ రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ మంత్రి అనగాని సత్యప్రసాద్




**రేపల్లె లక్ష్యం న్యూస్ :-**

తుఫాన్ ప్రభావాన్ని నిరంతరం రియల్ టైం గవర్నెన్స్ తో కార్యదక్షుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, లోకేష్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అధికారులకు సూచనలు చేస్తూ, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, ప్రతి బాధితునికి ఈ ప్రభుత్వం అండగా ఉందని అన్నారు. గురువారం పట్టణంలోని పురపాలక సమావేశ మందిరంలో మున్సిపల్, రెవెన్యూ, డ్రైనేజ్, ఇరిగేషన్, ఎంపీడీవో, అగ్రికల్చర్, ఫిషరీస్, హౌసింగ్ ఆర్ అండ్ బి, విద్య, వైద్య, ఆరోగ్య, విద్యుత్, సాంఘిక సంక్షేమం, వివిధ శాఖల డివిజన్, మండల స్థాయి అధికారులతో తుఫాను ప్రభావం, తీసుకున్న చర్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మొంథా తుఫాన్ ప్రభావాన్ని వీలైనంత వరకు తగ్గించడానికి కూటమి ప్రభుత్వం చేసిన కృషి ఒక చరిత్ర అని, గత ఆరు రోజులగా సీఎం, డిప్యూటీ సీఎం, ఆర్టీజీఎస్ మంత్రి లోకేష్ మైక్రో లెవల్లో పర్యవేక్షించారని, అనివార్య కారణాల వల్ల రెండు ప్రాణాలు పోయాయి తప్ప, ప్రాణ,ఆస్థి నష్టాన్ని పెద్ద ఎత్తున తప్పించాంమని, పంటలకు జరిగిన నష్టాన్ని హెక్టార్ కు రూ.25 వేల వరకు పరిహారం ఇచ్చే అవకాశముందని, మత్స్యకారులకు అదనపు సహాయం, ఇళ్లు దెబ్బతిన్న వారిని కూడా ఆదుకుంటాం అని తెలిపారు. కానీ బ్లూ మీడియా తుఫాన్ సమయంలో కూడా అబద్దాలను ప్రచారం చేస్తోంది. తుఫాన్ సమయంలో కూటమి పార్టీల నేతలంతా బూత్ లెవల్ నుండి రాష్ట్ర స్థాయి వరకు సహాయ చర్యల్లో పాల్గొన్నారని, కానీ వారి ప్రభుత్వ హాయంలోగానీ, ఇప్పుడు గానీ వైసీపీ నేతలు తుఫాన్ వస్తే కనిపించరని ఎద్దేవా చేశారు. సీఎం చంద్రబాబు వెనువెంటనే తుఫాన్ ప్రాంతాల్లో బాధితుల వద్దకు వెళ్లారని, కానీ గత ముఖ్యమంత్రి స్టేజ్ కట్టించుకొని బాధితులను ఆయన దగ్గరకే రప్పించుకున్నారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలు, చేస్తున్న సహాయం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని సంతోషాన్ని వ్యక్తం చేశారు.

# పోలీస్ శాఖలో బదిలీలు...

ఎన్టీఆర్ జిల్లా నందిగామ:
వీరులపాడు మండల ఎస్సై గా అభిమన్యు...
పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై 2 అభిమన్యుకు స్థానచలనం...
వీరులపాడు మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్గా బి అభిమన్యు నియమిస్తూ ఉత్తర్వులు జారీ...
వీరులపాడు మండలం ఎస్సైగా జి. అనిల్ కుమార్ విజయవాడ ఎస్సార్ పేటకు బదిలీ...
నందిగామఎస్సై 2అభిమన్యు స్థానంలో రెడ్డిగూడెంఎస్సై మోహన్ రావు నియమించిన విజయవాడ సిపి రాజశేఖర్ బాబు.


D.O.No.1482/2025
C.No.01 /A.1/2025

Office of the Commissioner of Police,
NTR Police Commissionerate,
Vijayawada City, dated.29.10.2025.

ORDER

The following Sub-Inspectors of Police, NTR Police Commissionerate, Vijayawada City are transferred and posted to Police Stations on administrative grounds as noted against each:

| S. NO | Name of the Sub-Inspector of Police S/Sri | Present place of Working | Posted to |
|---|---|---|---|
| 1 | B.Abhimanyu, SI-6450 | Nandigama PS | Veerulapadu PS |
| 2 | G.Anil, SI-6525 | Veerulapadu PS | SR Pet PS |
| 3 | B.Mohan Rao, SI 6263 | Reddigudem PS | Nandigama PS |
| 4 | M.Durga Maheswara Rao, SI-6281 | VR | Machavaram PS |

The Assistant Commissioner of Police, CSB, and Concerned officers, NTR Police Commissionerate, Vijayawada City are directed to relieve the above Sub-Inspectors of Police with instructions to report in the new assignment immediately and inform their date of relief/joining to this office for record.

## డి వి ఆర్ కాలనీ 18 వార్డు నందిగామ తుఫాను కారణంగా నేల కి ఒరిగిన చెట్టు



కాలనీవాసులకి ఎటువంటి ఇబ్బంది లేకుండా సమస్య చెప్పిన వెంటనే అధికారులు వెంటనే స్పందించి చెట్టును తొలగించారు. అందుబాటులో జెసిపి లేకపోయినా 9వ సచివాలయం శానిటేషన్ అధికారి సురేష్ దగ్గరుండి మునిసిపల్ కార్మికులతో చెట్టును తొలగించారు.సమస్య ఉంది అని కాలనీవాసులు చెప్పిన వెంటనే స్పందించి వెంటనే చెట్టును తొలగించినందుకు సురేష్ కి, మున్సిపల్ కార్మికులకు కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.

## పునరావాస కేంద్రాన్ని సందర్శించిన
### ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేతంగిరాల సౌమ్య



**కంచికచర్ల మండలం అక్టోబర్ 30 లక్ష్యం ప్రతినిధి**
ఎగువ ప్రాంతాల నుంచి మున్నేరు వరద కొనసాగుతున్న ప్రవాహ నేపథ్యంలో, కీసర గ్రామంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం సందర్శించారు. తంగిరాల సౌమ్య తో పాటు ఉమ్మడి కృష్ణాజిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు.ఈ పునరావాస కేంద్రంలో గత మూడు రోజులుగా 87 మంది బాధితులు తలదాచుకుంటున్నట్లు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. కేంద్రంలో ఉన్న బాధితులతో ప్రత్యక్షంగా మాట్లాడిన తంగిరాల సౌమ్య , వారికి అందుతున్న వసతి, ఆహారం, వైద్య సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. అవసరమైన చోట తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు.వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకుని, పునరావాస కేంద్రంలో బాధితుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అందువల్ల బాధితులకు అవసరమైన అన్ని రకాల సదుపాయాలు కల్పించేందుకు సిద్ధంగా ఉండాలని అధికారులకు సూచించారు. ప్రజల భద్రత, ఆరోగ్యం, ఆహార అవసరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమి నేతలు, పునరావాస కేంద్ర బాధితులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వీరులపాడు మండల ఎస్సై గా అభిమన్యు...

వీరులపాడు మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్గా బి అభిమన్యు నియమిస్తూ ఉత్తర్వులు జారీ..
వీరులపాడు మండలం ఎస్సైగా జి. అనిల్ కుమార్ విజయవాడ ఎస్సార్ పేటకు బదిలీ.



# వృద్ధులకు అన్నదానం




**తెనాలి అక్టోబర్30(లక్ష్యం న్యూస్)**
స్థానిక బుర్రిపాలెం రోడ్ లోని శ్రీ మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమంలో పెనుగొండ క్షేత్ర పీఠాధిపతి ప్రజ్ఞానంద సరస్వతి (బాలస్వామి) ఆశీస్సులతో గురువారం దివ్వెల వెంకట శ్రీనివాసరావు తనయుడు చైతన్య కృష్ణ జన్మ దినోత్సవం సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా సాలిగ్రామ మఠం జాయింట్ సెక్రెటరీ ముద్దాభక్తుని రమణయ్య మాట్లాడుతూ సాలి గ్రామ మఠం సభ్యులు సేవా కార్యక్రమాలలో భాగంగా మహాత్మా గాంధీ సేవా శాంతి ఆశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించటం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకులు వజ్రాల రామలింగాచారి వై. కోటేశ్వరరావు, ఎలిమినేటి మాణిక్యాలరావు, గోపు రామకృష్ణ, రావూరి సుబ్బారావులు జన్మదినోత్సవం జరుపుకుంటున్న చైతన్య కృష్ణకు శుభాకాంక్షలు తెలిపారు.

## పోలీస్ మండపంలో ఓపెన్ హౌస్
# ఆయుధాలు నేర పరిశోధన పరికరాలపై విద్యార్థులకు అవగాహన

**గుంటూరు అక్టోబర్ 30 లక్ష్యం ప్రతినిధి**
పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లతో పాటు, పోలీసు మండపంలో ఓపెన్ హౌస్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ వకులజిందాల్ వెల్లడించారు. గురువారం పోలీస్ మండపంలో ఆయన, విద్యార్థులకు ,ఆయుధాలు, నేర పరిశోధనా పరికరాలపై అవగాహన కల్పించారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు .ఈ సందర్భంగా ఏకే 47 ,303 రైఫిల్ తో పాటు పలు ఆయుధాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. స్వయంగా వారి చేతుల్లోతుపాకీ పెట్టి, వాటిని ఎలా వినియోగించాలో అవగాహన కల్పించారు. అలాగే నేర పరిశోధనా పరికరాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా ఏదైనా ప్రమాదం ,హత్య జరిగినప్పుడు అక్కడ వేలిముద్రలు ఎలా సేకరించాలి, భౌతిక ఆధారాలు ఎలా సేకరించాలి, అన్నదానిపై వివరంగా తెలియజేశారు. అలాగే తీవ్రవాదులు, ఉగ్రవాదులుదాడులకు




పాల్పడినప్పుడు ఆ ప్రాంతంలో వినియోగించే బైనాక్యులర్స్ ,కెమెరాస్ వంటి వాటిపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా సైబర్ క్రైమ్ పై నేరస్తులనుఎలా పసికట్టాలో వివరించారు. అలాగే వివిధ ఘర్షణలు జరిగినప్పుడు లాఠీలు ఎలా వినియోగించాలి, శాంతిభద్రతలను ఎలా అదుపులోకి తీసుకురావాలి, అందుకు వినియోగించే వాటితో పాటు పోలీసుల రక్షణ కవచ్చాలపై కూడా విద్యార్థులకు అవగాహన



కల్పించారు .అనంతరం ఎస్పీ జిందాల్ మీడియాతో మాట్లాడారు .విద్యార్థులకు పోలీసుల విధుల పట్ల ,శాఖ పట్ల ఆసక్తిని కలిగించడం, శాంతిభద్రతలు పరిరక్షించే పోలీసు ఉద్యోగాలకు, ప్రోత్సాహాన్ని ఇవ్వడం తమ లక్ష్యం అన్నారు .ఆ దిశగా వివిధ పోలీస్ స్టేషన్లో ఇప్పటికే ఓపెన్ హౌసులు నిర్వహించామన్నారు. తాజాగా పోలీసు మండపంలో ఓపెన్ హౌస్ నిర్వహించామని ఎస్పీజిందాల్ వెల్లడించారు.

# క్రైస్తవులకు రక్షణ చట్టం కోరుతూ ర్యాలీ నిర్వహించిన పాస్టర్లు

**గుంటూరు అక్టోబర్ 30 లక్ష్యం ప్రతినిది**
క్రైస్తవుల పైన, చర్చిల పైన ,క్రైస్తవ మహిళల పైన దాడులు పెరిగిపోయిన నేపథ్యంలో, ఎస్సీ ఎస్టీ తరహాలో క్రైస్తవ అత్యాచార నిరోధక చట్టం చేయాలని ఐక్య అధ్యక్షులు గొల్లమూడి రాజసుందరబాబు డిమాండ్ చేశారు .గురువారం పాస్టర్లు, క్రైస్తవ పెద్దలతో కలిసి నగరంపాలెం నుండి ర్యాలీ ప్రారంభించారు. కలెక్టరేట్ వరకు ర్యాలీ సాగింది. అనంతరం సుమారు రెండు గంటలపాటు మోకాళ్లపై బైఠాయించి ఆందోళన సాగించారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రాజసుందర బాబు మాట్లాడారు .దేశంలో క్రైస్తవుల పైన ,చర్చిలు పైన, క్రైస్తవ మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో క్రైస్తవుల ,పాస్టర్ల రక్షణ కోసం, రక్షణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా 14 బిజెపి పాలిత రాష్ట్రాల్లో మత మార్పిడి నిరోధక చట్టం తేవడం దుర్మార్గమన్నారు. అటువంటి చట్టాన్ని వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్



చేశారు. అలాగే క్రైస్తవులు, పాస్టర్ల పైన దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. దాడులకు పాల్పడిన వారిని ఎస్సీ ఎస్టీ తరహాలో, అత్యాచార నిరోధక చట్టం తెచ్చి, వారిని కఠినంగా శిక్షించాలన్నారు. గుంటూరు నగరంలోక్రైస్తవ సమాధులు నిండిపోయాయని, నూతనంగా స్థలాలు కేటాయింపు చేయాలని కోరారు. మణిపూర్ తో పాటు పలు రాష్ట్రాల్లో క్రైస్తవులను నిరాశ్రయులు చేశారని



ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ జాబితాలో క్రైస్తవులను చేర్చేందుకు ,రాజ్యాంగంలో అడ్డంకిగా ఉన్న పేరాత్రీని, తొలగించాలని రాజసుందర్ బాబు డిమాండ్ చేశారు. ఉద్యమం గుంటూరు నుంచి ఆరంభించామని, రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం కొనసాగుతుందని ఆయన వివరించారు. మత స్వేచ్ఛ కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లు ఆమోదించే వరకు పోరు ఆగదని రాజ సుందర బాబుస్పష్టం చేశారు.

# తుఫాన్ కి దెబ్బతిన్న నరసరావుపేట పట్టణంలోని అన్ని రోడ్లను
## తక్షణమే మరమ్మతులు చేయాలని - సిపిఐ డిమాండ్

### ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు తక్షణమే గుంతలను పూడ్పించాలి

**నరసరావుపేట అక్టోబర్ 30 (లక్ష్యం న్యూస్):**
నరసరావుపేట పట్టణంలోని చిలకలూరిపేట రోడ్ లోని బ్రిడ్జి డౌన్ ఉన్నటువంటి గుంతలను తక్షణమే పూడ్చివేయాలి నీళ్ళని యుద్ధ పాతిక కిన తొలగించాలి ప్రజలకి అసౌకర్యాలు కలిగించకుండా చూడాలి అని సిపిఐ పల్నాడు జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు డిమాండ్ చేశారు. ఈరోజు సిపిఐ ఆధ్వర్యంలో చిలకలూరిపేట బ్రిడ్జి కింద ఉన్నటువంటి బాబా పేట 6 వార్డ్ దగ్గర మొంథా తుఫాను వల్ల పెద్ద గొయ్యి ఏర్పడిందని దానివల్ల నీళ్లు ఎటు పోయే పరిస్థితి లేదని వెంటనే నీటిని తొలగించాలని గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడచాలని నీరసనాతెలియజేయడం జరిగింది




మొంథా తుఫాను వల్ల పెద్ద ఎత్తున వర్షం పడటం వల్ల గుంతల మయం గా నరసరావుపేట పట్టణం తయారైందని ఎమ్మెల్యే అరవింద బాబు తక్షణమే మున్సిపల్ అధికారులతో గుంతలన్నీ బూడిపించాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కాసా రాంబాబు విజ్ఞప్తి చేశారు దీనివల్ల ప్రజల నాన్న ఇబ్బందులు పడుతున్నారని ఎక్కడ నీరు అక్కడ నిలువ



ఉందని నీటిని తొలగించాలని గుంతలను పూడ్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకులు ఉప్పలపాటి రంగయ్య, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం నాగేశ్వరావు, సిపిఐ నాయకులు, అరుణ్, వెంకయ్య, నాగేశ్వరావు, మధు హేమంత్, నాని, తదితరులు పాల్గొన్నారు.

## కీసర బ్రిడ్జి వద్ద మున్నేరు వరద ఉధృతి పరిశీలన
## ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పిలుపు



గురువారం నాడు ఎగువ ప్రాంతాల నుంచి ప్రవహించిన భారీ వర్షపు నీటి ప్రభావంతో మున్నేరు నది వరద ప్రవాహం 1,17,399 క్యూసెక్కులకు చేరింది. ఈ నేపథ్యంలో కంచికచర్ల మండలం కీసర బ్రిడ్జి వద్ద వరద ఉధృతిని జిల్లా కలెక్టర్ శ్రీ లక్ష్మీ శా, పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు, ఉమ్మడి కృష్ణ జిల్లా కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సౌమ్య మాట్లాడుతూ – "మున్నేరు నది పరివాహక ప్రాంత ప్రజలు ఈ రెండు రోజులు అప్రమత్తంగా ఉండాలి. ఎగువ ప్రాంతాల నుంచి మరిన్ని నీటివిడుదలలు రావచ్చని అంచనా ఉన్నందున వరద ఉధృతి పెరిగే అవకాశం ఉంది. ప్రజలు తమ ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకుని పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలి" అని సూచించారు.గత రాత్రి నుంచే అధికారులు మరియు సిబ్బంది వరద ప్రభావిత గ్రామాల్లో ప్రజలను అప్రమత్తం చేస్తూ సురక్షిత ప్రదేశాలకు తరలిస్తున్నారని పేర్కొన్నారు. పునరావాస కేంద్రాల్లో బాధితులకు అన్ని రకాల సదుపాయాలు – ఆహారం, తాగునీరు, వైద్య సేవలు, విద్యుత్, పరిశుభ్రత – ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందుబాటులో ఉంచాలని ఆమె అధికారులకు ఆదేశించారు.మున్నేరు నది పరివాహక ప్రాంతమంతా అధికారులు, సిబ్బంది, ప్రజాప్రతినిధులు సమన్వయంగా పని చేస్తూ పరిస్థితిని అదుపులో ఉంచేందుకు చర్యలు కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, కూటమి నేతలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ పునరావాస కేంద్రాల ప్రజలకు రేషన్ పంపిణీ ప్రారంభించిన మంత్రి నాదెండ్ల


**తెనాలి అక్టోబరు30(లక్ష్యంన్యూస్)**
మొంథా తుఫాను దృష్ట్యా పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు రేషన్ సరుకులు పంపిణీని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ గురువారం ప్రారంభించారు. తెనాలి పురపాలక సంఘం పరిధిలో చంద్రబాబు నాయుడు కాలనీలోను,తెనాలి మండలం పెదరావూరు గ్రామంలో తుఫాన్ దృష్ట్యా పునరావాస కేంద్రాల్లో ఉన్న ప్రజలకు రేషన్ సరుకులు పంపిణీ చేస్తామని చెప్పిన వెంటనే పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించడం జరిగింది. ఇందులో భాగంగా గుంటూరు జిల్లాలో 153 పునరావాస కేంద్రాల్లో 4,553 కుటుంబాలకు చెందిన 9,451 మంది ప్రజలకు పునరావాసం కల్పించారు. రేషన్ కిట్లలో 25 కిలోల బియ్యం, ఒక కిలో పంచదార, కంది పప్పు, బంగాళ దుంపలు, ఉల్లిపాయలు, పామాయిల్ ఉన్నాయి.ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తుఫానును సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. తుఫాను హెచ్చరికలు అందిన వెంటనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రభుత్వ యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారని చెప్పారు. విపత్తును సమర్థవంతంగా ఎదుర్కోవడం జరిగిందని, అధికారులు అందరూ క్షేత్ర స్థాయిలో ఉండి పర్యవేక్షణ చేశారని అభినందించారు. విపత్తుల సమయంలో పునరావాస కేంద్రాలలో మంచి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని, ప్రభుత్వం ఇస్తున్న సమాచారం పట్ల విశ్వాసం కలిగి ఉండాలని చెప్పారు. విపత్తుల సమయంలో ప్రభుత్వం అందించే సూచనలు, సలహాలు పాటించి, సహకరించాలని సూచించారు. సమాజంలో మార్పు ప్రజలతోనే రావాలని అన్నారు.




ప్రభుత్వం కొత్త పథకాలను తీసుకువస్తున్నాయని, మెరుగైన సేవలు అందించుటకు అధునాతన టెక్నాలజీని ఉపయోగిస్తున్నామని తెలిపారు. ప్రతి నెల 26న రేషన్ ను అందిస్తున్నామని, తక్కువ ధరకే అన్ని నిత్యావసర సరుకులు అందించుటకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రాష్ట్రంలో 29,700 మంది డీలర్లు ఉన్నారని తెలిపారు. అర్హులందరికీ పింఛన్లు అందించడం జరుగుతుందని, ప్రతి నెల రూ.2,700 కోట్లు పింఛన్లుగా పంపిణీ జరుగుతోందని, ప్రతి కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వం పని చేస్తుందన్నారు. సహాయం అవసరం అనుకుంటే అందిస్తామని, దివ్యాంగులకు రేషన్ అందించుటకు ప్రత్యేక చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. తెనాలిలో రెండు పూటల తాగు నీరు అందించుటకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. తెనాలి చంద్రబాబు నాయుడు కాలనీలో మురుగు నీటి కాలువల పనులు పూర్తి చేస్తామని చెప్పారు. కూటమి ప్రభుత్వం మీతోనే ఉందన్నారు.జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాలు అందిన వెంటనే తుఫానుపై జిల్లా యంత్రాంగం అప్రమత్తం అయిందన్నారు. జిల్లా యంత్రాంగం సమష్టిగా, సమర్థవంతంగా పనిచేయడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదన్నారు. తుఫాను అనంతర చర్యలు చేపట్టామని, జిల్లాలో రేషన్ కిట్లతోపాటు కుటుంబానికి గరిష్టంగా 3 వేల రూపాయలు నగదు పంపిణీ పారదర్శకంగా చేస్తున్నామని అన్నారు. జిల్లాలో ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవడానికి ఆరోగ్య సర్వే చేపట్టామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, తెనాలి పురపాలక సంఘం చైర్ పర్సన్ రాధిక, కమీషనర్ జె. రామ అప్పల నాయుడు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ కె. తులసి, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ప్రమాదం...! వ్యక్తికి తీవ్ర గాయాలు





**కొల్లిపర అక్టోబర్ 30 (లక్ష్యం న్యూస్)**
మండలంలో విద్యుత్ శాఖ మరమ్మత్తులు జరుగుతున్న సమయంలో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం ఒక వ్యక్తి ప్రాణం మీదకు వచ్చింది. మొంథా తుఫాన్ ప్రభావంతో దెబ్బతిన్న విద్యుత్తు లైన్లను మరమ్మత్తుల చేస్తున్న సమయంలో అన్నవరం గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసరావు (48) అనే వ్యక్తి విద్యుత్ శాఖ అధికారుల వద్ద కూలి పని చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి స్తంభం పై నుండి కింద పడ్డాడు. ఈ నేపథ్యంలో అతనికి గాయాలయ్యాయి. అతని కొల్లిపర్ర ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా డాక్టర్ శ్రావణి అతన్ని పరీక్షించి కాలు విరగడం తో పాటు ఒక చెయ్యి తీవ్రంగా కాలిందని హాస్పటల్ తెలిపారు. విద్యుత్ ప్రమాదంలో గాయపడిన శ్రీనివాసరావు ని 108 సహాయంతో మెరుగైన వైద్యం కోసం తెనాలి హాస్పిటల్ కి తరలించారు. విద్యుత్ సిబ్బంది చేయవలసిన పనులను



రోజువారి కూలీలతో చేయించటం ఏమిటి అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రమాద ఘటనలో విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యం వహించినట్లు తెలుస్తుంది. ఈ ప్రమాదంపై ఉన్నత స్థాయి అధికారులు స్పందించి ఇటువంటి ఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులు వాపోతున్నారు.

# రైతులు అధైర్యం వద్దు ప్రతి గింజ కొంటాం మంత్రి నాదెండ్ల

**తెనాలి అక్టోబరు30(లక్ష్యంన్యూస్)**
అధైర్యం వద్దు ప్రతి గింజ కొంటాం అని రాష్ట్ర పౌర సరఫరా శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెనాలి మండలం పెదరావూరు గ్రామంలో మొంథా తుఫానుకు దెబ్బతిన్న వరి పొలాలను జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి మంత్రి పరిశీలించారు. రైతులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. తాలు ఎక్కువ వస్తుందని, పంట నష్టం కలుగుతుందని రైతులు తెలిపారు. అనంతరం మీడియాతో మంత్రి మాట్లాడుతూ జిల్లాలో 24 వేల హెక్టార్ల పంట నీటి ముంపుకు గురై దెబ్బతిందని 6వేల హెక్టార్ల పంట తెనాలి నియోజకవర్గంలో దెబ్బతిందన్నారు. రైతు బాధ వర్ణనాతీతం అన్నారు. ముఖ్యమంత్రి దృష్టిలో పెట్టి కేంద్ర ప్రభుత్వ సమన్వయంతో ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకుంటుందని, రైతుకు భరోసా లభిస్తుందని చెప్పారు. రైతులు తుఫానుకు తరచూ గురి అవుతున్నారని, ఈ తరుణంలో ఉద్యాన



పంటలకు మారాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే ఇతర జిల్లాల్లో ఆయిల్ పామ్, కోకో వంటి వాణిజ్య పంటలకు మారటం జరిగిందని చెప్పారు. ప్రతి గింజ కొంటామని, రైతుకు మద్దతు ధర ఇస్తామని, కొనుగోలు చేసిన ధాన్యానికి 48 గంటల్లో నగదు చెల్లింపు జరుగుతోందని, రాష్ట్రంలో 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు చర్యలు



చేపట్టామని తెలిపారు. ఇ. క్రాప్ బుకింగ్ కు ఏర్పాట్లు చేస్తామని, కౌలు రైతులకు ఎటువంటి సమస్య లేకుండా చూస్తామని మంత్రి మనోహర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అయితా నాగేశ్వర రావు, స్థానిక నాయకులు, అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.


## ఆర్యవైశ్య సంఘం నందిగామతరుపున ఉచితంగా నిరు పేదలకు బియ్యం పంపిణి-పారేపల్లి సాయిబాబు

**"మొంథా"తుఫాను సందర్భంగా ...నిరుపేదలకు**
**బియ్యం పంపిణీ**
**చంటిపిల్లలు,వృద్ధులు,ఒంటరి**
**మహిళలు,నిరాశ్శ్రయులకు చేయూత**
**"ఇండ్ల చుట్టూ వరద...దారుణ పరిస్థితి"**
**"బిక్కు బిక్కు మంటూ అసహాయ స్థితి..."**
**"ఆక్రందనలు... కన్నీటి బ్రతుకులు..."**
**"సాయం కోసం ఎదురు చూపులు..."**









**గురువారం నందిగామ: NTR జిల్లా**
ఆర్యవైశ్య సంఘం-నందిగామ ప్రముఖులు:పారేపల్లి సాయిబాబు ఆధ్వర్యంలో.... ఈ రోజు నందిగామ శివారు ఉమా కాలనీ ప్రక్కన గుంట క్వారీ రోడ్డు నందు చుట్టూ 20-30 అడుగుల నీటి మధ్యలో దుర్భర,దారుణ పరిస్థితుల్లో... ప్రాణాలను అరచేత పట్టుకొని బిక్కు బిక్కు మంటూ, నివసిస్తున్న నిరుపేదలైన 21 కుటుంబాలకు ఒక్కొక్కరికి 10 కేజీలు చొప్పున సాంబా మసూరి బియ్యం పంపిణీ జరిగింది.నందిగామ సమీపం నవాబుపేట గ్రామ వాస్తవ్యులు స్వర్గీయ పోలిశెట్టి సుధాకర్ ని స్మరించుకుంటూ... వారి భార్య పద్మావతి కుమారులు పోలిశెట్టి వెంకటరావు,పోలిశెట్టి ఉపేంద్ర,పోలిశెట్టి సురేష్ సహకారంతో పంపిణీ గావించటమైనది.ఈ కార్యక్రమంలో పబ్బతి జనార్దనరావు ,ఈదా వెంకటరెడ్డి,ఏడుకొండలు, బలుసుపాటి నాగరాజు, మనోజ్ భోజనం బండి డ్రైవర్ శివాజీ తదితరులు పాల్గొన్నారు

## తుఫాన్ ముప్పు నుండి తేరుకున్నప్రజానీకం: సాధారణ స్థితికిజనజీవనం

**గుంటూరు అక్టోబర్ 30 లక్ష్యం ప్రతినిధి**
పెను తుఫాన్ ముప్పుతో మూడు రోజులపాటు అస్తవ్యస్తమైన జనజీవనం ,గురువారం ఉదయానికి సాధారణ స్థితికి చేరుకుంది .భారీ వర్షాల, ఈదురుగాలుల ముప్పు నుండి తేరుకున్న ప్రజలు గురువారంసాధారణ జీవన కార్యకలాపాలు సాగించారు. ఉదయాన్నే పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులతో కళకళలాడాయి.అలాగే సాధారణ ఎండలు రావడంతో ప్రజానీకం ఊపిరి పీల్చుకుంది .మూడు రోజులపాటు ఎడతెరిపిలేని వర్షాలతో వణికిపోయిన ప్రజలు, గురువారం సాధారణ ఎండలతో ఉపశమనం చెందారు. రోడ్లపై రాకపోకలు ఎదాలపంగా సాగాయి. ఆర్టీసీ బస్టాండ్ ల నుండి ,బస్సుల రాకపోకలు ఆరంభమయ్యాయి. అలాగే రద్దయిన పలు రైళ్లనుతిరిగి పట్టాల పైకి పంపారు. దాంతో ప్రయాణికులు గమ్య స్థానాలకు రాకపోకలు సాగించి ఊరట చెందారు. అలాగే ,మూడు రోజులపాటు మూసివేసిన షాపింగ్ మాల్స్, దుకాణాలు గురువారం తెరుచుకున్నాయి. వినియోగదారులతో క్రిక్కిరిసి పోయాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు యదాలపంగా పనిచేశాయి. పూర్తి స్థాయిలోబ్యాంకింగ్ ,ఇతర సేవలు పొందటానికి ఆస్కారం



ఏర్పడింది. అలాగే మూడు రోజులపాటు, పనులు లేక పస్తులతో ఉన్న పేదలు, గురువారం నాడు తిరిగి కూలి పనుల్లో నిమగ్నమయ్యారు. సాధారణ ప్రజానీకం జనజీవనం సాఫీగా సాగిపోయింది .తుఫాను ముప్పుతో పలువురు బాధితులు పునరావాస కేంద్రాల నుండి తిరిగి ఇంటి బాట పడుతున్నారు .వారికి అవసరమైన పరిహారం, బియ్యం ,ఇతర నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్నారు .అలాగే రేషన్ దుకాణాల ద్వారా బియ్యంపంపిణీకి చర్యలు ఆరంభించారు.పెను తుఫాన్ తో పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకునేందుకు వ్యవసాయ శాఖ సమావేశమైంది. క్షేత్రస్థాయిలో ఏఏ పంటలకు ఎంత నష్టం వాటిల్లిందో అంచనాకు వచ్చింది .ఆమెరకు ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపి, రైతాంగానికి పరిహారం అందించేందుకు కార్యోన్ ముఖం అయ్యారు. అలాగే తుఫాన్ తో నష్టపోయిన, ఇల్లు కూలిపోయిన, నిరాశ్రయులుఅయిన వారికి కూడా, పరిహారం అందించేందుకు అంచనాలు వేసి ,ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపించేందుకు కసరత్తు ఆరంభించారు. మొత్తం మీద పెను తుఫాన్ ముప్పు తొలగిపోవడంతో, ప్రజా జీవనం సాధారణ స్థితికి చేరుకుంది .కొన్నిచోట్ల రోడ్ల డ్రైన్లు మరమ్మత్తులను యంత్రాంగం యుద్ధ ప్రాతిపదికన చేపడుతుంది. దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. అలాగే కూలిన చెట్ల స్థానంలో రాకపోకలు సజావుగా సాగేందుకు చర్యలు పూర్తి చేసింది .అనేక వాగులు వద్ద రోడ్లపై నీరు నిలవకుండా రాకపోకలు సజావుగా సాగేలా చర్యలను పూర్తి చేశారు.కలెక్టర్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, నగర మేయర్ రవీంద్ర ,కమిషనర్ పులి శ్రీనివాసులు, ఎమ్మెల్యేలు నసీర్, మాధవి తోపాటు వివిధ శాఖల అధికారులు సమన్వయంగా కృషి సాగించడంతో ,పెను తుఫాన్ ధాటికి ఎటువంటి ప్రాణ ఆస్తి నష్టం జరక్కుండా, చర్యలు తీసుకోవడంతో ప్రజానీకం ఊపిరి పీల్చుకుంది.

# తుఫాన్ వల్ల దెబ్బతిన్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

## ఏపీ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

**తెనాలి అక్టోబరు30(లక్ష్యంన్యూస్)**
మోంథా తుఫాన్ తో దెబ్బతిన్న రైతులను ఆదుకోవాలి.రెవిన్యూ,వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే క్షేత్రస్థాయిలో పర్యటించి దెబ్బతిన్న పంటలను నమోదు చేయాలి.వరికి ఎకరాకు 25వేల రూపాయలు, అరటి, పసుపు, క్యాలీ ఫ్లవర్ వంటి పంటలకు 50వేల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి.ఉచిత పంటల బీమా అమలు చేయాలని ఆంధ్ర ప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకరరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.గురువారం తెనాలి నియోజకవర్గం లోని కొల్లిపర,తెనాలి, మండలాల్లోని దావలూరు, జముడుపాడు, బుర్రిపాలెం తదితర గ్రామాల్లో దెబ్బతిన్న వరి పంట పొలాలను ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే ప్రభాకర్ రెడ్డి, గుంటూరు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ములకా శివ సాంబిరెడ్డి, రైతు సంఘం కొల్లిపర మండల నాయకులు వై. బ్రహ్మేశ్వరరావు, ముక్కంటి తదితరులతో కలిసి పరిశీలించారు. జరిగిన పంట నష్టానికి సంబందించిన వివరాలను రైతుల నుండి అడిగి తెలుసుకున్నారు.అనంతరం సిఐటియు కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు తుఫాన్ ప్రభావంతో పంటలు దెబ్బతిన్న రైతుల వివరాలు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ అధికారులు పర్యటించి నమోదు చేస్తారని, అందరినీ ప్రభుత్వం ఆదుకుంటుందని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రకటించారు. కానీ క్షేత్రస్థాయిలో అధికారులు ఎక్కడా పర్యటించడం లేదు. దెబ్బతిన్న పంటల వివరాలు నమోదు చేయడంలేదు. ఇప్పటివరకు ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు ఎవరైనా గ్రామాల్లో పర్యటించి జరిగిన నష్టాన్ని నమోదు చేశారా అని రైతును అడగగా ఇప్పటివరకు ఎవరు రాలేదని, మొదట మీరే వచ్చారని రైతు సంఘం ప్రతినిధి బృందానికి రైతులు తెలిపారు. దావలూరు గ్రామంలో వీఆర్వో, సచివాలయ వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు కలిసి రైతు సంఘం ప్రతినిధి బృందం దెబ్బతిన్న పంటల నమోదుకు సంబంధించి అడగగా మాపై అధికారుల నుండి పంటలను నమోదు చేయమని మాకు ఇప్పటివరకు ఎలాంటి సమాచారం లేదని, అలాంటి ఆదేశాలు వచ్చిన తర్వాత పంటలు నమోదు చేస్తామని చెప్పారని అన్నారు.ప్రభుత్వం చెబుతున్న దానికి క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉన్నదని ఇప్పటికైనా తక్షణమే పంటలు దెబ్బతిన్న రైతులను గుర్తించి నమోదు చేయాలని ప్రభుత్వాన్ని ప్రభాకర్ రెడ్డి కోరారు.గత ప్రభుత్వం అనుసరించిన పంటల బీమా విధానం రైతులకు ఎంతో మేలు చేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల భాగస్వామ్యం పేరుతో ఉచిత పంటల భీమాకు



రైతులను దూరం చేశారని, కరువు, తుఫానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా పంటలబీమా రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని ఉచిత పంటల బీమా పథకాన్ని పునరుద్దరించాలని ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు.గుంటూరు జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ తుఫాన్ కారణంగా పంటలు దెబ్బతినటమే కాదు, తుఫాన్ కు ముందు కురిసిన అధిక వర్షాల వల్ల కూడా నిమ్మ తోటలు భారీగా దెబ్బతిన్నాయని నిమ్మ రైతులను అందుకునేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విలేకరుల సమావేశంలో రైతు సంఘం కొల్లిపర, దుగ్గిరాల మండల నాయకులు ముక్కంటి, బ్రహ్మేశ్వరరావు పాల్గొన్నారు.

## మత్స్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల

### సమీక్షా సమావేశంలో మత్స్య శాఖలో అమలవుతున్నటువంటి వివిధ పథకాలు పైన చర్చించారు



**నరసరావుపేట అక్టోబర్ 30 (లక్ష్యం న్యూస్)::**
మత్స్యశాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్ల మైనర్ ఇరిగేషన్ చెరువులకు సంబంధించిన మత్స్య సహకార సంఘాలకు కనిష్ట ధరలకు లీజుకి ఇచ్చుట, 2. జిల్లాలోని 3300 ఎకరాలకు చాపలు మరియు రొయ్యల పెంపకం దారులకు లైసెన్సులు మంజూరు చేసి సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించుట, 3.జిల్లా వ్యాప్తంగా 1500 మందికి మంచినీటిలో వేట చేసుకునే మత్స్యకారులకు లైసెన్సులు జారీ చేయుట, 4. ప్రభుత్వం 1.50 పైసలకే యూనిట్ నాణ్యమైన విద్యుత్తును సరఫర చేయుట, 5. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకం ద్వారా జిల్లాలోని మత్స్యకారులకు పలు రకాల సబ్సిడీ పథకాలను అందజేయుచున్నామని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎస్ . సంజీవ రావు వివరించారు ప్రస్తుతం మొంథా తుఫాన్ వల్ల మత్స్యకారులు ఎవరైనా పడవలు మరియు వలలకు నష్టం వాటిల్లినట్లయితే పారదర్శకంగా ఎన్యూమరేషన్ చేయవలెనని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# నష్టపరిహారం నివేదికలు సిద్ధం చెయ్యండి

## టెలికాన్ఫిరెన్స్ ద్వారా అన్ని శాఖల అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా



**నరసరావుపేట అక్టోబర్ 30 (లక్ష్యం న్యూస్)::**
మొంథా తుఫాను నష్టపరిహారం నివేదికలు త్వరితగతిన సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పేర్కొన్నారు, గురువారం స్థానిక కలెక్టరేట్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా తుఫాను నష్ట గణన ప్రక్రియ అంశంపై జిల్లాలోని అధికారులతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తుఫాను బాధితులకు నష్టపరిహారం అందించడంలో అధికారులు క్షేత్రస్థాయిలో సమగ్రంగా విచారణ జరిపి సంబంధిత రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో పరిశీలన జరిపి వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారు, నివేదికల సిద్ధం చేసినచో ప్రభుత్వం దృష్టికి తీసుకొని పోయి నిధులు మంజూరు చేయడానికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు, విద్యుత్ శాఖ, హౌసింగ్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖ, వ్యవసాయ, ఉద్యానవని శాఖ అధికారులు సమగ్ర రిపోర్ట్ అందజేయాలని ఆదేశించారు, జిల్లా నిధుల నుండి కూడా మొంథా తుఫాను బాధితులకు నష్టపరిహారం అందజేయడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని వివరించారు. తుఫాన్ వలన నష్టపోయిన గృహాలు తప్పులు లేకుండా నివేదికలు అందజేయాలని, ఆర్ అండ్ బి ఆధ్వర్యంలో ఎన్ని కల్వర్టులు దెబ్బతిన్నాయి, నివేదికల సిద్ధం చేయాలని, ఇరిగేషన్ ఆధ్వర్యంలో ఎన్ని చెరువులు , మరమత్తు పనులు చేపట్టాలో ఆర్డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో ఎన్ని రోడ్లు మరమత్తు పనులు చేపట్టాలో, విద్యుత్ శాఖ వలన ఎంత మేర నష్టం జరిగిందో, పశుసంవర్ధక, పంటలు ఎంత నష్టం జరిగిందో, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో ఏ ఏ మండలాలలో ఎంత నష్టం జరిగిందో నివేదిక సిద్ధం చేయాలని ఆదేశించారు, ఈ కార్యక్రమంలో జిల్లాలోని అన్ని శాఖలు అధికారులు పాల్గొన్నారు.

# పంట నష్టం అంచనాలను తయారు చేయాలి

## కలెక్టర్ వినోద్ కుమార్



**బాపట్ల అక్టోబర్30(లక్ష్యం న్యూస్)**
బాపట్ల, జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల పంట నష్టాలను తయారు చేయాలని జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లోని న్యూ. వి.సీ హాల్ లో తుఫాను ప్రభావంవల్ల దెబ్బతిన్న పంట నష్టాల అంచనాలు,కృష్ణా నది, నల్లమడ కాలువలు ప్రవాహం ఎక్కువగా ఉన్నందున తీసుకోవాల్సిన చర్యల పై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో తుఫాను ప్రభావం వల్ల దెబ్బతిన్న వ్యవసాయ మరియు ఉద్యానవన పంటల వివరాలను తయారు చేయాలని అధికారులను ఆయన ఆదేశించారు. వ్యవసాయ, ఉద్యాన వన పంటలు నష్టపోయిన రైతుల వివరాలను పారదర్శకంగా తయారు చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో తుఫాను తగ్గినప్పటికీ కృష్ణానది పరివాహక ప్రాంతంలో ప్రవాహం పెరిగినందున మరియు గుంటూరు జిల్లా నుండి వచ్చే నల్లమడ వాగు ప్రవాహం పెరిగినందున చుట్టుపక్కన గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ చెప్పారు. కృష్ణానది నుండి నీటి ప్రవాహం పెరిగే అవకాశాలు ఉన్నందున భట్టిప్రోలు, కొల్లూరు, రేపల్లె ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆయన అధికారులకు చెప్పారు. రేపల్లె బట్టిప్రోలు, కొల్లూరు మండలాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# ప్రజలకు ఏ కష్టం వచ్చిన కూటమి ప్రభుత్వం ముందుంటుంది.

## అనుభవం ఉన్న చంద్రన్న నాయకత్వంలో మొంధా తుఫాన్ ను సమర్ధవంతంగా ఎదుర్కొన్నాము



**గిద్దలూరు అక్టోబర్30 (లక్ష్యం న్యూస్)**
మొంథా తుఫాన్ పునరావాస బాధితులకు రేషన్ సరుకులు పంపిణి చేసిన ఎమ్మెల్యే ముత్తుముల
మొంథా తుఫాన్ ముంపు ప్రాంత ప్రజలకు గిద్దలూరు శాసనసభ్యులు శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డి గారు రేషన్ పంపిణి చేశారు. పట్టణంలోని పాములపల్లె రోడ్డులోని రేషన్ షాపులో, తుఫాన్ తీవ్రత తగ్గిన అనంతరం పునరావాస కేంద్రం నుండి తమ గృహాలకు చేరుకున్న 17వ వార్డు సారంగపాని వీధికి చెందిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గారు 25కేజీల బియ్యం, కేజీ చెక్కర, కేజీ కందిపప్పు, కేజీ వంట నూనె, కేజీ ఉల్లిపాయలు, కేజీ బంగాళాదుంపలు అందచేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి మాట్లాడుతూ గిద్దలూరు నియోజకవర్గంలో మొంథా తుఫాన్ ప్రభావంతో చెరువులు, వాగులు వరదలతో పోటేత్తాయన్నారు. గిద్దలూరు పట్టణంలోని ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి అక్కడ అన్నీ వసతులు కల్పించామని, పునరావాస కేంద్రాల నుండి వచ్చిన వారికీ కూటమి ప్రభుత్వం నేడు రేషన్ సరుకులు పంపిణి చేస్తున్నామన్నారు.

# నేడు మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం

**తెనాలిఅక్టోబరు30(లక్ష్యంన్యూస్)**
పురపాలక సంఘం కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కౌన్సిల్ హాలులో మున్సిపల్ చైర్ పర్సన్ తాడిబోయిన రాధికా రమేష్ అధ్యక్షతన జరుగుతుందని,21 అంశాలతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని,కౌన్సిలర్లు ఈ సమావేశానికి హాజరుకావాలని చైర్ పర్సన్ కోరారు.

# 786 రఫీ నీ కలిసిన ..ప్రభుత్వ బాలికల కళాశాల వార్డెన్ మరియు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



**లక్ష్మి న్యూస్ నాయుడుపేట**
**అక్టోబర్30:–**
తిరుపతి జిల్లా నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలో విన్నమాలలో తాసిల్దార్ఆఫీస్ పక్కన ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహమును ఏర్పాటు చేయడం జరిగింది. అక్కడనుండి విద్యార్థినిలు శ్రీ పసల గుర్రప్ప శెట్టి జూనియర్ కళాశాలకు మరియు జడ్పీ బాయ్స్ హై స్కూల్ కు. నడుచుకుంటూ రావాలంటే చాలా ఇబ్బందికరంగా ఉండడంతో. ఈరోజు ప్రభుత్వ బాలికల కళాశాల వసతి గృహము వార్డెన్ మరియు శ్రీ పెసల గుర్రపు శెట్టి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మరియు లెక్చరర్స్. టిడిపి యువ నాయకుడు మరియు 786 సేవా సంఘం అధ్యక్షుడు. నాయుడుపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ 786 రఫీ. నీ కలవడం జరిగింది. విద్యార్థినిలు ఎదుర్కొంటున్న సమస్యలను చెప్పడంతో వెంటనే స్పందించిన 786 రఫీ. స్థానిక ఎమ్మెల్యే గారితో మాట్లాడి సమస్యను పరిష్కరిద్దామని హామీ ఇచ్చారు అంతేకాకుండా ప్రభుత్వం మీకు బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేసే వరకు. నా సొంత నిధులతో బస్సు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ హనుమంతరావు,అధ్యాపకులు కల్లూరు గురవయ్య,రవి, రమణ రావు,మేర్లపాక శ్రీనివాసులు పాల్గొన్నారు.

# లోకహితార్థం శ్రవణా నక్షత్ర వేద పారాయణ



**తెనాలిఅక్టోబరు30(లక్ష్యంన్యూస్)**
స్థానిక నాజర్ పేట లోని విద్యాసంకర భారతీయ నరసింహ సదనంలో వేదిక బ్రాహ్మణ సేవా సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం శ్రవణా నక్షత్రాన్ని పురస్కరించుకొని వేద పారాయణ నిర్వహించారు. పండిత సామవేదం సత్యనారాయణ నిర్వహణలో జరిగిన పారాయణ కార్యక్రమంలో పండితులు వేద పనసలను పారాయణం చేశారు. సమాఖ్య ప్రధాన కార్యదర్శి తాడేపల్లి సూర్యనారాయణ మూర్తి మాట్లాడుతూ లోకేతార్థంగా ప్రతినెల శ్రవణా నక్షత్రం రోజున వేద పారాయణ కార్యక్రమాన్ని గత 11 మాసాల నుండి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పారాయణ అనంతరం పండితులను సమాఖ్య ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో సమాఖ్య ప్రతినిధులు కుందేటి వెంకట సుబ్రహ్మణ్యం, భాగవతుల కామేశ్వరరావు, తాడేపల్లి నాగ సుబ్రహ్మణ్యం, ప్రభాకర్ శర్మ, ఆంజనేయులు, మేడూరు శ్రీనివాసమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# నీట మునిగిన వరి పంట పొలాలను, వాణిజ్య పంటలను పరిశీలిస్తున్న మాజీ ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



**కొల్లిపర అక్టోబర్ 30 (లక్ష్యం న్యూస్)**
మండలంలో పాత బొమ్మువాని పాలెం, మున్నంగి, వల్లభాపురం మరియు కొల్లిపర గ్రామాలలో మొంథా తుఫాన్ కారణంగా అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పంట పొలాలను, మెట్ట పైరు మినప పంటలను, వాణిజ్య పంటలైన అరటి, తమలపాకు, కంద, కూరగాయలు, పసుపు, మరియు వివిధ రకాల పంట పొలాలను పరిశీలించి, రైతులకు కలిగిన నష్టం గురించి రైతు సోదరులను అడిగి తెలుసుకుని వారికి మేమున్నాం అంటూ ధైర్యం చెప్పారు తెనాలి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్. శివకుమార్ మాట్లాడుతూ.. మొంథా తుఫాన్ కారణంగా కొల్లిపర మండలంలో పంట పొలాలు నీట మునిగాయని, మెట్ట పంటలు మినప, పెసర దెబ్బతిన్నాయని, అలాగే వాణిజ్య పంటలైన అరటి, తమలపాకు, కంద, కూరగాయలు, పసుపు, మరియు వివిధ రకాల పంటలకు కూడా బాగా నష్టం వాటిల్లిందని తక్షణమే ప్రభుత్వం స్పందించి నీట మునిగిన పంట పొలాలకు, వాణిజ్య పంటలకు నష్టపరిహారం చెల్లించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళ్ళం వెంకట అప్పారెడ్డి, భీమవరపు సంజీవరెడ్డి, జొన్నల శివారెడ్డి, భీమవరపు శివ కోటి రెడ్డి, ఈద యశ్వంత్ రెడ్డి, చంచల రామిరెడ్డి, నేర్ల కుటుంబ రెడ్డి, గుడ్ వెల్ కృష్ణారెడ్డి, నాలాది బుజ్జిబాబు, పిల్లి గంగాధర్, మండ్రు రాజు, ఎంద్రపాటి స్టాలిన్, ఉన్నవ నాని, బొమ్మువానిపాలెం శ్రీనివాసరావు, ఈద హర్షవర్ధన్ రెడ్డి, బ్రహ్మారెడ్డి, రైతు అధ్యక్షుడు సాంబిరెడ్డి, వెంకటప్ప రెడ్డి, వంగా సుధాకర్ రెడ్డి, తాతా సతీష్, భీమవరపు విష్ణువర్ధన్ రెడ్డి, దూర రత్నబాబు, జముడుపాడు బోసు బాబు, వెంకట్ రెడ్డి, బొమ్మువాని పాలెం అనిల్, అవుతు శేఖర్ రెడ్డి, అవుత నగేష్ రెడ్డి, తదితర రైతు నాయకులు పాల్గొన్నారు.

# తుఫాను ప్రభావిత పంట పొలాలను పరిశీలించిన

## ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య .








**కంచికచర్ల మండలం :**
తుఫాను ప్రభావంతో నష్టపోయిన పంట పొలాలను పరిశీలించేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గురువారం కంచికచర్ల మండలం కీసర గ్రామాన్ని సందర్శించారు. తంగిరాల సౌమ్య తో పాటు వ్యవసాయ శాఖ అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ పర్యటనలో పాల్గొన్నారు. కీసర పరిసర ప్రాంతాల్లో ప్రత్తి మరియు మొక్కజొన్న పంటలు పాడైపోయినట్లు రైతులు ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యకు వివరించారు. పంట పొలాల్లోకి వెళ్లి ప్రత్యక్షంగా నష్టాన్ని పరిశీలించిన తంగిరాల సౌమ్య , రైతులతో మాట్లాడి వారి బాధలను విన్నారు. నష్టపరిహార అంచనాలను త్వరితగతిన సిద్ధం చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, “కూటమి ప్రభుత్వం రైతన్నకు అండగా నిలుస్తుంది. ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటాం” అని హామీ ఇచ్చారు. రైతుల నష్టాన్ని తగ్గించేందుకు అవసరమైన సహాయం అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ కోగంటి వెంకట సత్యనారాయణ బాబు, రైతులు,రైతు నాయకులు కూటమి నేతలు, స్థానిక ప్రజానీకం తదితరులు పాల్గొన్నారు.

# ఎంఏఎం కళాశాల నందు ప్రోటోటైప్/ప్రాసెస్ డిజైన్ అండ్ డెవలప్మెంట్ అంశంపై వర్క్ షాప్

**నరసరావుపేట అక్టోబర్ 30 (లక్ష్యం న్యూస్)::**
స్థానిక కేసానుపల్లిలోని ఎం.ఏ.ఎం ఉమెన్స్ ఇంజనీరింగ్ కాలేజ్ లో “ప్రోటోటైప్ / ప్రాసెస్ డిజైన్ అండ్ డెవలప్మెంట్” అనే అంశంపై వర్క్ షాప్ నిర్వహించబడింది అని కళాశాల డైరెక్టర్ దరువూరి శ్రావ్య పృథ్వీరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా. ఎస్. రవి చంద్, ప్రొఫెసర్ %౮% డైరెక్టర్, డిఎన్ఆర్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాల, భీమవరం విచ్చేసి విద్యార్థులతో మాట్లాడుతూ, ప్రోటోటైప్ రూపకల్పన మరియు ప్రాసెస్ డెవలప్మెంట్ యొక్క ప్రాముఖ్యత, ఆవిష్కరణాత్మక ఆలోచనలను ఎలా రూపంలోకి తేవాలి, పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా ప్రాజెక్టులను ఎలా అభివృద్ధి చేయాలో వివరించారు. ఆయన ప్రాక్టికల్ ఎగ్జాంపిల్స్ ద్వారా విద్యార్థులలో ఆవిష్కరణాత్మక ఆలోచనను ప్రేరేపించారు. కళాశాల చైర్మన్ ఎం.ఆర్. శేషగిరిరావు మాట్లాడుతూ, విద్యార్థులు ఆలోచన నుండి రూపకల్పన వరకు అభివృద్ధి






దశలను అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రోటోటైప్ దశలో తప్పులను గుర్తించి సరిచేసుకోవడం ద్వారా ఆవిష్కరణాత్మక ఆలోచనను పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సాదినేని రామారావు మాట్లాడుతూ,విద్యార్థులు టీమ్ వర్క్, ప్రాజెక్ట్ ప్లానింగ్, టెస్టింగ్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఆయన ఉదాహరణగా “జొమాటో వంటి యాప్లు ఒక చిన్న ఆలోచనగా మొదలై, సరైన ప్రణాళికతో ప్రపంచ స్థాయికి ఎదిగాయి” అని పేర్కొన్నారు. ఈ వర్క్ షాప్ కు ప్రొఫెసర్ జె. రవిశంకర్ కోఆర్డినేటర్ గా వ్యవహరించారు. అలాగే విభాగాధిపతులు రాధికా,సితారా, నవీన్, ఫణి పాల్గొన్నారు.

# పట్టణంలో అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేసిన చైర్ పర్సన్ రాధికా రమేష్

**తెనాలిఅక్టోబరు30(లక్ష్యంన్యూస్)**
పురపాలక సంఘం పరిధిలో 112.86 లక్షల వ్యయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు. దీనిలో భాగంగా గురువారం 16,17,20,24,25 వ వార్డులలో సిసి రోడ్డు,సిసి డ్రైనేజీ,కల్వర్ట్ ల పనులకు మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక రమేష్ శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ జె. రామ అప్పలనాయుడు,డి.ఈ.ఈ. ఏ.శ్రీనివాసరావు,ఏ.ఈ. సూరిబాబు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.





# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా బస్సు యాత్రను జయప్రదం చేయండి ఏఐఎస్ఎఫ్

**తెనాలి అక్టోబరు30(లక్ష్యంన్యూస్)**
రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్ కోరారు. గురువారం స్థానిక గాంధీ నగర్ లోని సిపిఐ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బస్సు యాత్రను చేపట్టటం జరిగిందని తెలియజేశారు. ఈ బస్సు యాత్ర యొక్క ముఖ్య ఉద్దేశం గత ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పట్టించుకోలేదని, నేడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును కాపాడుతామని హామీలు ఇచ్చి నేడు అధికారం వచ్చి సంవత్సరకాలం గడుస్తున్నప్పటికీ ఎటువంటి సమస్యల పైన స్పందించకపోవడం బాధాకరమని అన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులతో పలు సందర్భాల్లో సమావేశాలు ఏర్పాటుచేసి అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రతి విద్యార్థి సమస్యను తీర్చే బాధ్యత నాది అని హామీ ఇచ్చి నేడు అధికారంలోకి వచ్చిన తరువాత హామీలను తుంగలో తొక్కినటువంటి ఘనత రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కే దక్కిందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 6,400 కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్మెంట్,




స్కాలర్షిప్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో ప్రైవేటీకరణ చేసే విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తెనాలి నియోజకవర్గంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు చేయాలని మంత్రి నాదెండ్ల మనోహర్ ను కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హాస్టల్స్ లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ఒకసారి అధికారులు సందర్శించి తక్షణమే పరిష్కరించాలని లేనిపక్షాన ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. తెనాలి నియోజవర్గంలో జరిగే బస్సు యాత్రలో విద్యార్థులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు మద్దినేని కిరణ్ బాబు, గుంటూరు జిల్లా అధ్యక్షుడు గండు శివ మాట్లాడుతూ ఇచ్చాపురం నుంచి హిందూపురం వరకు జరిగే బస్సు యాత్రలో విద్యార్థులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద చర్చించడం జరుగుతుందని తెలియజేశారు.రేపు తెనాలిలో జరిగే బస్సు యాత్రలో ముఖ్య అతిథులుగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు బందెల నాసర్జీ, వలరాజు పాల్గొని ప్రసంగిస్తారని తెలియజేశారు. ఈసమావేశంలో మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు చెరుకుమల్లి సింగారావు,సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు బొల్లిమంత కృష్ణ మాస్టర్ , ఏఐఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మనీ,రవి, పోట్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఏ కష్టం వచ్చినా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

## తుఫాను ప్రభావ నిరాశ్రయులకు ఆహారం పంపిణీ







### మొంథా తుఫాను బీభత్సంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు తక్షణ సహాయం

**నరసరావుపేట అక్టోబర్ 30 (లక్ష్యం న్యూస్)::**
మొంథా తీవ్ర తుఫాను విస్తృత నష్టాన్ని కలిగించింది. గత మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలు, కాలువలు పొంగడం, వరదలు పలు జిల్లాల్లో దెబ్బ తీశాయి. పల్నాడు జిల్లా నరసరావుపేట నియోజకవర్గంలో మాత్రమే కాకుండా,విస్తరించిన ప్రాంతాల్లో ప్రాణ నష్టం జరగకుండా నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు రక్షణ చర్యలు చేపట్టారు. తుఫాను ప్రభావంతో నిరాశ్రయులైన పేదలకు ప్రభుత్వ నిధులపై ఆధారపడకుండా తన నిధులతో తక్షణమే భోజన సదుపాయం కల్పించారు. తుఫాను ఉద్రిక్తతలు మొదలైన రోజు నుంచే డాక్టర్ అరవింద బాబు సేవా భావాన్ని ప్రదర్శించారు. నరసరావుపేటలోని టిట్కో హౌసెస్ దగ్గర చిలకలూరిపేట రోడ్‌లో వరద ముంపుకు గురైన కుటుంబాలకు మొదటిగా ఆహార పదార్థాలు, వేడి భోజనం అందించారు. ఇక్కడి లోతట్టు ప్రాంతాల్లో నివసించే పేదలు, కార్మికులు ప్రధానంగా బాధితులు. అలాగే, ఎస్ ఆర్ కే టి కాలనీ, చంద్రబాబు నాయుడు కాలనీ, లింగంగుంట్ల ఎస్టి కాలనీల్లో వర్షాలతో తడుస్తూ వరదలు పొంగిన ప్రాంతాల్లో ఉండి భయపడిన ప్రజలకు భోజనం, నీరు, మందులు అందించేలా ఏర్పాటు చేశారు. “ప్రభుత్వ సహాయం చేరే వరకు ప్రజలు ఆకలి, దాహంతో బాధపడకూడదు. ఇది నా బాధ్యత” అని డాక్టర్ అరవింద బాబు చెప్పుకొచ్చారు. తుఫాను ప్రభావంతో నరసరావుపేట, సత్తెనపల్లి ప్రాంతాల్లో కాలువలు ఉధృతంగా పొంగి రోడ్లపై నీరు ప్రవాహించడం, వేలాది ఎకరాల పంటలు మునిగిపోవడం జరిగాయి. ఈ నేపథ్యంలో డాక్టర్ అరవింద బాబు రాత్రి బవళ్ళు పర్యటించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా స్థానిక అధికారులు, కార్మికులతో కలిసి పనిచేశారు. ప్రాణ నష్టాలు జరగకుండా అనేక రక్షణ ఏర్పాట్లు చేపట్టారు. ఇది మాత్రమే కాకుండా, తన వైద్య పరిజ్ఞానంతో బాధితులకు ప్రాథమిక చికిత్సా సదుపాయాలు కూడా అందించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సమాచారం ఇవ్వకుండా రైల్వే గేటు మూత..కాలనీ వాసులు గొంతు కోత.

**లక్ష్యం న్యూస్ నాయుడుపేట అక్టోబర్ 30:-**

తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని ఎన్.ఎస్.ఆర్ కాలనీ రైల్వే గేటు సమస్యపై సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి ఆధ్వర్యంలో రెవెన్యూ,రైల్వే, మున్సిపల్ అధికారులు జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశాన్ని గురువారం కాలనీ వాసులతో నిర్వహించారు..ముందుగా కాలనీ వాసులు మాట్లాడుతూ సుమారు 500 కుటుంబాలకు పైగా ఎన్.ఎస్.ఆర్ కాలనీలో పెద్దల కాలం నుండి 78వ రైల్వే గేట్ ద్వారానే రాకపోకలు సాగిస్తూ ఉండేవారమని అయితే ఒక ఎటువంటి సమాచారం లేకుండా ఇక్కడ ఉన్న రైల్వే గేట్ మూసివేసి సుమారు 5 కిలోమీటర్ల మేర ప్రయాణించే విధంగా వినమాల వరకు రహదారిని ఏర్పాటు చేసి తమను ఇబ్బందులు గురిచేస్తున్నారని ఆర్డిఓ దృష్టికి తీసుకువచ్చారు.. అంతేకాకుండా గత మూడు నెలలుగా ఇక్కడ ఉన్న రైల్వే గేటును సైతం మూసివేసి కంకర రాళ్లు,పెద్ద పెద్ద రాళ్లను రహదారిపై అడ్డుగా వేసి రాకపోకలను అడ్డుకుంటున్నారని



ఆవేదన వ్యక్తం చేశారు...కాలనీలో ప్రతినిత్యం సుమారు 200 మంది విద్యార్థులు,మహిళలు,ముసలి వాళ్ళు,ప్రమాద భారీతంగా ఉన్న రైల్వే ట్రాక్ దాటుకుని పట్టణంలోకి రావాల్సి వస్తుందని అన్నారు. అంతేకాకుండా మహిళలు అనేకమంది రోజు కూలి వెళ్లేందుకు ఈ రైల్వే గేటు ద్వారానే వెళ్లాల్సి ఉంటుందని అన్నారు..అయితే ఎన్.ఎస్.ఆర్ కాలనీ వాసులకు రైల్వే అండర్ బ్రిడ్జి గాని పాత గేటు ద్వారానే రాక పోకలు రహదారి గానీ,యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేయలేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనకు పూనుకుంటామని కాలనీ వాసులు ఆర్డీవోకు వివరించారు...ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ గతంలో రెవెన్యూ, రైల్వే అధికారులు గ్రామ సభ జరిపారని చెప్పడంతో గ్రామస్తులు ఒక్కసారిగా అడ్డుకున్నారు..తమకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదని రెవెన్యూ రైల్వే అధికారులు బడా బాబులతో కుమ్మక్కై విన్నమాల వద్ద నుంచి రహదారి ఏర్పాటు చేసి రైల్వే గేటును ముగించి వేశారని ఆవేదన వ్యక్తం చేశారు..దీంతో ఆర్డీవో సమస్యను ఉన్నతాధికారులకు నివేదికిస్తామని అక్కడి నుంచి ఏమి చెప్పకుండా లేచి వెళ్లిపోయారు...ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మాగర్ల రాజేంద్ర, మున్సిపల్ కమిషనర్ షేక్ ఫజులల్లా, రైల్వే పిడబ్ల్యుడి నజీర్, ఎస్ఐ ఆదిలక్ష్మి,రైల్వే పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులకు దొరికిన అటవీ దొంగ



**బాపట్ల అక్టోబర్30 (లక్ష్యం న్యూస్)**

ఏసీబీ అధికారులకు దొరికిన రేపల్లె రేంజ్ అధికారి వివి రమణ రావు. ఈ సారు వారు మామూలు వారు కాదు .. గతంలో కోటి 40 లక్షలు బిల్లు చేసి 25 శాతం లంచం ఆశించగా పాతిక లక్షల చెల్లించిన ప్రస్తుతం పట్టించిన వీర్లంకయ్య. ప్రస్తుతం ఐదు లక్షల 90 వేలు చేసిన బిల్లుకు 25 శాతం అంటే లక్ష,పాతిక వేలు ఆశించడంతో డబ్బులు చెల్లిస్తూ ఏసీబీ అధికారులకు పట్టించిన కాంట్రాక్టర్ వీర్లంకయ్య.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరిలో

# నవంబర్ 4వ తేదీన సాయంత్రం 6గంటపకు అయ్యప్ప స్వామి పడిపూజ

**మంగళగిరి శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయ ప్రాంగణంలోని కళ్యాణం గ్రౌండ్‌లో పడిపూజ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించనున్న మంత్రి నారా లోకేష్**

**మంగళగిరి అక్టోబర్ 30 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**

ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరి పట్టణం శ్రీలక్ష్మినరసింహస్వామి ఆలయ ప్రాంగణంలోని నవంబర్ 4వ తేదీన అయ్యప్ప పడిపూజ మహోత్సవంను నిర్వహించనున్నారు. ఆ పడిపూజ ఏర్పాట్లకు సంబంధించి బుధవారం శ్రీలక్ష్మినరసింహస్వామి దేవస్థానం ఆవరణలో నియోజకవర్గంలో ఉన్న గురుస్వాములతో నిర్వహకులు సన్నాహక సమావేశం నిర్వహించారు. పడిపూజ ఏర్పాట్లపై చర్చించారు. ఈ సందర్భంగా గురుస్వాములు, నిర్వహకులు మాట్లాడుతూ నవంబర్ 4వ తేదీన సాయంత్రం 6 గంటల నుంచి నిర్వహించనున్న పడిపూజ కార్యక్రమానికి మంత్రి నారా లోకేష్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిస్తారని చెప్పారు. శ్రీమధు నంబూద్రి గురుస్వామి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవం అంగరంగ వైభంగా నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ప్రత్యేక మండపంలో అయ్యప్ప స్వామికి అలంకరణ చేసి 18 పడిమెట్లకు కర్పూర దీపాలు వెలిగించి పూజలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్వామి వారికి ఎంతో వైభోపేతంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. డప్పు శ్రీను భజన బృందం ఆకట్టుకునే భజన కార్యక్రమాన్ని ప్రదర్శిస్తుందన్నారు. స్వామియే శరణం అయ్యప్ప..శరణంశరణం అయ్యప్ప..స్వామి శరణం అయ్యప్ప అంటూ అయ్యప్ప స్వామి నామస్మరణతో మంగళగిరి ప్రాంతం మార్మోగుతుందని అన్నారు. సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఈ పడిపూజకు అయ్యప్ప స్వాములు, శివస్వాములు, భవానీలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవ్వుతారని చెప్పారు. పడిపూజ అనంతరం స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేయడంతో పాటు అన్నప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు. మంత్రి నారా లోకేష్ సహకారంతో మంగళగిరిలో స్వామివారి పడిపూజ మహోత్సవం



నిర్వహిస్తుండటం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. శ్రీ అయ్యప్ప స్వామి భక్తులు మాలధారణ గావించి నలభై ఒక్క రోజులపాటు కఠినమైనటువంటి దీక్షలు చేపట్టి అనంతరం ఇరుముడి కట్టుకొని శబరిమలై వెళ్లి శ్రీ అయ్యప్ప స్వామికి మొక్కులు సమర్పించుకుంటారని అన్నారు. స్వామివారి చల్లని చూపు నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు.

## ఈనెల 1వ తేదీన గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం




**దెందులూరు, అక్టోబర్30 (లక్ష్యం):**

దేశంలోనే అత్యంత ప్రసిద్ధి చెందిన శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ విద్య కళాశాలలో 1981ь82 వ సంవత్సరంలో చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వ్యాయామ కళాశాల పూర్వ విద్యార్థి, మాజీ ఆంధ్ర యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ డాక్టర్ పి ఆర్ నారాయణస్వామి అన్నారు. గురువారం దెందులూరు మండలం గోపన్నపాలెంలోని శ్రీ సీతారామ ప్రభుత్వ వ్యాయామ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ నతానియల్ ఆధ్వర్యంలో కళాశాలలో పూర్వ విద్యార్థులు ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 45 సంవత్సరాల క్రితం వ్యాయామ కాలేజీలో చదివిన 1981–1982 సంవత్సరం పూర్వ విద్యార్థులు 70 మంది విద్యార్థులు ఈనెల 1వ తేదీన గోపన్నపాలెంలోని వ్యాయామ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమం ద్వారా కలవడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పోలీస్ క్రీడా ఉపాధ్యాయులుగా, ప్రిన్స్ పాల్స్ గా, వివిధ ప్రొఫెసర్లుగా వివిధ రంగాల్లో స్థిరపడిన ప్రముఖులు, ప్రభుత్వ ఉద్యోగులు అందరం కలిసి పూర విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని డాక్టర్ నారాయణస్వామి,జె ప్రభాకరరావు , జి కుసుమ కుమారి,ఈ బ్రహం, కే పురుషోత్తం పూర్వ విద్యార్థులు తెలిపారు.

# ఎంపిఎం కాలేజీలో వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా

## ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు





**ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎంపిఎం విద్యాసంస్థల అధినేత మేదరమెట్ల రామా శేషగిరిరావు, డాక్టర్ నెల్లూరు రమేష్**

**నరసరావుపేట అక్టోబర్ 30 (లక్ష్యం న్యూస్)::**

నరసరావుపేటలోని ఎం ఏ ఎం కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో "వరల్డ్ స్ట్రోక్ డే అవేర్‌నెస్ ప్రోగ్రామ్" ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డా. నెల్లూరి రమేష్ పాల్గొని విద్యార్థులకు స్ట్రోక్ గురించి సమగ్ర అవగాహన కల్పించారు. తన ప్రసంగంలో ఆయన మాట్లాడుతూ స్ట్రోక్ అనేది మెదడు భాగాలకు రక్తప్రసరణ ఆగిపోవడం వల్ల సంభవించే తీవ్రమైన పరిస్థితి అని, దాన్ని "బ్రెయిన్ అటాక్" అని కూడా పిలుస్తారని వివరించారు. సమయానుకూలంగా చికిత్స అందించకపోతే ప్రాణాపాయం లేదా శాశ్వత వికలాంగత్వం కలగవచ్చని హెచ్చరించారు. అధిక రక్తపోటు, మధుమేహం, పొగ త్రాగడం, అధిక కొలెస్ట్రాల్, మోటాపన వంటి అంశాలు స్ట్రోక్‌కు ప్రధాన కారణాలని ఆయన వివరించారు. అలాగే ఆయన విద్యార్థులకు స్ట్రోక్ లక్షణాలను గుర్తించడానికి ఎఫ్ ఏ ఎస్ టి (ఫేస్ డ్రాపింగ్, ఆర్మ్ వీక్నెస్ , స్పీచ్ డిఫికల్ట్, టైం టు కాల్ ఎమర్జెన్సీ) పద్ధతిని గుర్తుంచుకోవాలని సూచించారు. తక్షణ వైద్యసహాయం పొందడం వల్ల రోగి ప్రాణాలను కాపాడుకోవచ్చని ఆయన చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. ప్రసాద్ రావు మాట్లాడుతూ, "ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆరోగ్య పరమైన చైతన్యాన్ని పెంపొందించడమే కాక, సమాజానికి సేవ చేయాలనే భావనను పెంచుతాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని చైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు ఆశీర్వదిస్తూ, "మానవ సేవే మాధవ సేవ" అనే ఉద్దేశ్యంతో విద్యార్థులు ఆరోగ్య సంబంధిత సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు డా. ఎస్. రాజిని మరియు శాలెం రాజు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, వాలంటీర్లు, విద్యార్థులు చురుకుగా పాల్గొన్నారు.చివరగా కళాశాల తరపున ముఖ్య అతిథికి కృతజ్ఞతలు తెలియజేస్తూ స్మారక చిహ్నం అందజేశారు.

# తుఫాను ప్రభావ ప్రాంత ప్రజలకు బియ్యం, నిత్యావసరాలను పంపిణీ - ధూళిపాళ్ళ

**పొన్నూరు అక్టోబర్ 30(లక్ష్యం న్యూస్)::**

తుఫాను బాధితులకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది, తుఫాను ప్రభావ ప్రాంత ప్రజలకు బియ్యం, నిత్యావసరాలను అందించాలని సీఎం చంద్రబాబు గారు ఆదేశించడంతో ఈ మేరకు ప్రభుత్వం జీవో జారీ చేసింది అని ,



నిత్యవసర సరుకులుగా బియ్యం 25kg , కందిపప్పు 1kg, వంటనూనె 1kg, ఉల్లిపాయలు 1kg, బంగాళా దుంపలు 1kg, చక్కర 1Kg, లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు,

పొన్నూరు నియోజకవర్గంలో 860 కుటుంబాలు

1. పెదకాకాని మండలం 141 కుటుంబాలకు,
2. చేబ్రోలు మండలంలో 117 కుటుంబాలకు,
3. పొన్నూరు పట్టణంలో 380 కుటుంబాలకు,
4. పొన్నూరు మండలోని 222 కుటుంబాలకు,

కూటమి ప్రభుత్వం నిత్యావసర సరుకులను అందిస్తున్నట్లు పొన్నూరు నియోజకవర్గ శాసనసభ్యులు ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ గారు తెలియజేశారు.

# తుఫానుతో నీట మునిగిన పంటలను పరిశీలించిన టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్

## నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుంది: దారు నాయక్



**విజయపురిసౌత్ : అక్టోబర్ 30 గురువారం ( లక్ష్యం న్యూస్)**

మొంథా తుఫాన్ బీభత్సవానికి మాచర్ల మండలం కొత్తపల్లి లో నీట మునిగిన పంటలను టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు యం.దారు నాయక్ గురువారం పరిశీలించారు.ముందుగా ఆయన రైతులతో సమావేశం అయ్యారు.అనంతరం దారునాయక్ మాట్లాడుతూ నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు.తుఫానుతో పంటలను కోల్పోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.తక్షణ సహాయం కింద రైతు కుటుంబానికి 3 వేల చొప్పున ప్రభుత్వం ఇస్తుందని పేర్కొన్నారు.ముందస్తు ప్రణాళిక తో సీఎం చంద్రబాబు నాయుడు తుఫాను నష్టాన్ని తగ్గించారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మాచర్ల మండల అధ్యక్షుడు నేరేటి వీరాస్వామి యాదవ్, ముడావత్ శ్రీను నాయక్, కాలే లూర్దు, ముడావత్ వెంకటేశ్వర్లు నాయక్, రాంసింగ్ నాయక్, బాలు నాయక్, జీవల శ్రీను,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పొంగిపొర్లుతున్న నల్లమడ వాగు



**బాపట్ల అక్టోబర్30(లక్ష్యం న్యూస్)**





తుఫాను ప్రభావం నేపథ్యంలో పొంగిపొర్లుతున్న నల్లమడ వాగు ప్రవాహ ఉధృతిని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించి అధికారులకు పులుసూచనలు చేశారు. గురువారం, బాపట్ల జిల్లాలో ప్రవహిస్తున్న నల్లమడ వాగు ప్రవాహాన్ని, నల్లమడ వాగు ప్రవహిస్తున్న పరిసర ప్రాంతాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు.అప్పికట్ల రెవెన్యూ డివిజనల్ పరిధిలో ప్రవహిస్తున్న నల్లమడ వాగు ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించి ప్రస్తుత నీటి ప్రవాహం గురించి డ్రైనేజీ అధికారులను ఆయన ఆరా తీశారు. నల్లమడ వాగు లో 42 వేల క్యూసెక్కుల వరద నీరు ప్రవహిస్తుందని, వరద ప్రవాహం నిలకడగా ఉందని డ్రైనేజీ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. నల్లమడ వాగు ప్రవహించే తీర గ్రామాల వివరాలను బాపట్ల తాహసిల్దార్ మ్యాపు ద్వారా కలెక్టర్ కు వివరించారు. జిల్లెలమూడి డబల్ లైన్ వంతెన వద్ద నల్లమడ వాగు ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పరిశీలించారు. నల్లమడ వాగులో ప్రవహించే వరదనీరు పొంగి ఇరిగేషన్ పంట కాలువలో కి వెళుతున్న ప్రాంతాన్ని ఆయన పరిశీలించారు. ఇరిగేషన్ కెనాల్ ఎన్ని కిలోమీటర్లు ప్రవహిస్తుంది, ఎక్కడ కలుస్తుంది మొదలగు వివరాల పై ఆయన ఇరిగేషన్ శాఖ అధికారులను ఆరా తీశారు. పంట కాలువ 13.3 కిలోమీటర్లు ప్రవహించి ఈస్ట్ తుంగభద్ర కెనాల్ లో కలుస్తుందని ఇరిగేషన్ శాఖ అధికారులు కలెక్టర్ కు వివరించారు. ఇరిగేషన్ కెనాల్ ఈస్ట్ తుంగభద్ర కాలువ మార్గంలో ఉన్న అన్ని సుయిస్ లను తెరచి నీటిని పంట కాలవల్లోకి మళ్లించాలని కలెక్టర్ తెలిపారు. నీటిని వంట కాలువలోకి తరలించేటప్పుడు నీరు పొలాల్లోకి వెళ్ళకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన అధికారులకు తెలిపారు. నల్లమడ వాగు కరకట్ట బలహీనంగా ఉన్నచోట బలోపేతంకు చర్యలు తీసుకోవాలని ఆయన డ్రైనేజీ శాఖ అధికారులకు సూచించారు. నల్లమడ వాగులోని వరదనీరు జిల్లెలమూడి గ్రామానికి చేసినందున ఆ ప్రవాహాన్ని డ్రోన్లు ద్వారా జిల్లా కలెక్టర్ పరిశీలించారు. నీటి ఉధృతి ఎక్కువైతే జిల్లెలమూడి గ్రామం ముంపుకి గురవుతుందని, గ్రామస్తులందరూ ముందస్తు చర్యలతో పునరావస కేంద్రంకు వెళ్లాలని ఆయన తెలిపారు. జిల్లెలమూడి గ్రామం వైపు నల్లమడ వాగు కరకట్టకు 4 లాకులు ఉన్నాయని, ప్రస్తుతం అవి శిథిలావస్థలో ఉన్నవని అందువల్ల వరద నీరు జిల్లెలమూడి గ్రామంలోకి వస్తుందని వాటిని వెంటనే పునరుద్దించాలని గ్రామస్తులు జిల్లా కలెక్టర్ ను కోరారు. 4 లాకులను పునరుద్ధరించుటకు ప్రతిపాదనలు తయారు చేయాలని,అత్యవసరమైన పనులను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ డ్రైనేజీ శాఖ అధికారులకు సూచించారు. జిల్లెలమూడి గ్రామంలో శ్రీ విశ్వ జనని పరిషత్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రమును ఆయన పరిశీలించారు. మూలపాలెం గ్రామపంచాయతీ వద్ద ప్రవహిస్తున్న నల్లమడ వాగు మరియు పంట కాలువ ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ పరిశీలించి, నల్లమడ వాగు ప్రవాహం వలన గ్రామానికి ఏమైనా సమస్య ఏర్పడుతుందా అని గ్రామస్తులను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత నీటి ప్రవాహంతో గ్రామానికి ఎటువంటి ప్రమాదం లేదని,నల్లమడ వాగు, ఇరిగేషన్ కాలువ నుండి వచ్చే వరద నీటి ప్రవాహం వలన పొలాలు నీట మునిగాయని గ్రామస్తులు కలెక్టర్ కు వివరించారు. వరద ప్రవాహం తగ్గిన తర్వాత పంట నష్టాలను అంచనా వేసి పరిహారంకు చర్యలు తీసుకుంటామని ఆయన గ్రామస్తులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల ప్రత్యేక మరియు బీసీ సంక్షేమ శాఖ అధికారి శివ లీల, బాపట్ల డ్రైనేజీ డి.ఈ ధనలక్ష్మి, బాపట్ల తహసిల్దార్ సలీమా, బాపట్ల ఇరిగేషన్ శాఖ అధికారులు, బాపట్ల ఎంపీడీవో మరియు తదితరులు పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అండగా ఉంటుంది: వెంకటేశ్వర్లు నాయక్, నరసింహారావు



**కారంపూడి: అక్టోబర్ 30 (లక్ష్యం న్యూస్)**

మొంథా తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా ఆదుకుంటుందని తాహసిల్దార్ వెంకటేశ్వర్లు నాయక్, వ్యవసాయ శాఖ అధికారి పోట్లు. నరసింహారావు అన్నారు. మొంథా తుఫాన్ ప్రభావంతో కారంపూడి మండలంలోని పలు గ్రామాలలో పడిపోయిన వరి పొలాలను గురువారం అధికారులు సందర్శించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ వరి పొలాలలో ఉన్న నీరును వెంటనే పూర్తిగా తొలగించాలని రైతులకు తెలియజేశారు. వరి కంకుల్లో మొలకలు వస్తే 50 గ్రాములు ఉప్పుని ఒక లీటర్ నీటిలో కలిపి పిచ్చిగా చేయాలని సూచించారు. పడిపోయిన వరి దుబ్బులను కర్ర సాయం లేదా తాడు సాయంతో పైకి నిలబెట్టుకోవాలని అన్నారు. రైతులకు వ్యవసాయ రంగంలో పరంగా ఎవరికైనా సమస్యలు వస్తే.. గ్రామాలలోని రైతు భరోసా కేంద్రాల్లో సిబ్బందిని కలిసి తమ సమస్యలను పరిష్కరించుకోవాల్సిందిగా కోరారు.

## వరద ప్రవాహానికి కొట్టుకుపోయిన వలలు,పుట్టీలు

### న్యాయం చేయాలంటూ మత్యకారుల ఆవేదన







**విజయపురిసౌత్ : అక్టోబర్ 30 గురువారం ( లక్ష్యం న్యూస్)**

తుఫాను బీభత్సం ధాటికి నాగార్జున సాగర్ డ్యామ్ దిగువ కృష్ణా నది లో చేపల వేట చేసే మత్యకారుల వలలు,పుట్టీలు నదిలో కొట్టుకుపోయిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది.బాధిత మత్యకారులు తెలిపిన ప్రకారం నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ దిగువ కృష్ణా నది లో సుమారు 30 మంది మత్యకారులు చేపల వేట చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తుఫాను ప్రభావంతో భారీ వర్షాలు పడటం తో సాగర్ డ్యామ్ కు ఎగువన నుంచి అకస్మాత్తుగా ఇన్ ఫ్లో పెరిగింది.దీనితో డ్యామ్ అధికారులు ఎటువంటి సమాచారం ఇవ్వకుండానే సాగర్ ప్రాజెక్టు గేట్లు ఎత్తివేశారు.దీనితో నది ఒడ్డున ఉన్న మత్యకారుల 5 పుట్టీలు,30 వలలు వరద ప్రవాహానికి కొట్టుకుపోయాయి.మరుసటి నీటి ప్రవాహం తగ్గడంతో కొన్ని వలలు ఒడ్డుకు కొట్టుకురాగా అవి చేపలు పట్టుకునేందుకు పనిచేయవని మత్యకారులు తెలిపారు.మత్యకారుల సంఘం మాజీ అధ్యక్షుడు ఎరిపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దిగువ కృష్ణా నదిలో వలలు,పుట్టీలు పోగుట్టుకున్న మత్యకారులను ప్రభుత్వం అదుకోవాలన్నారు. మత్యకారుల వలలు,పుట్టీలు నీటి ప్రవాహం లో కొట్టుకుపోవడం తో సుమారు 10 లక్షల నష్టం వాటిల్లిందని ఆయన తెలిపారు.

## పి పి పి పేరుతో మెడికల్ కాలేజీలు

### ప్రైవేటీకరణ వద్దు. జన విజ్ఞాన వేదిక



**చిలకలూరిపేట అక్టోబర్ 30 లక్ష్యం న్యూస్**

పట్టణంలోని ఆర్ వి ఎస్ సి వి ఎస్ హైస్కూల్ సమీపంలో ఉన్న జనవిజ్ఞానవేదిక కార్యాలయంలో గురువారం జనవిజ్ఞానవేదిక డివిజన్ సమావేశం జరిగింది. ఇందులో భాగంగా డా.గేయానంద్ రాసిన జనవిజ్ఞానవేదిక ప్రచురించిన "పీపీపీ పేరుతో మెడికల్ కాలేజీల ప్రవేటీకరణ వద్దు" పుస్తకాన్ని ఆవిష్కరించారు. జెవివి జిల్లా ఉపాధ్యక్షులు ఏవీ శివయ్య అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముక్య అతిథిగా డా.కొల్లా రాజమోహన్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెడికల్ కాలేజీలను ప్రైవేటి కరణ చేయటం వలన కలిగే నష్టాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో డా.పీవీ సుబ్బారావు, డా విన్సెంట్ పాల్, టి. ప్రతాపరెడ్డి, డా.దార్లబుజ్జిబాబు, కంచర్ల కోటేశ్వరరావు తదితరులున్నారు.

## మండల పాఠశాలలకు తెల్సా (తెల్సా) సంస్థ నుండి విద్యా సామగ్రి పంపిణీ..



**యడ్లపాడు అక్టోబర్ 30 లక్ష్యం న్యూస్**

మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో గురువారం తెల్సా (తెలుగు సొసైటీ అఫ్ అమెరికా – స్కూల్ సపోర్ట్) సంస్థ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది.మండలంలోని అన్ని ప్రాథమిక,యుపి, హైస్కూల్ లో 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు సంస్థ తరఫున ఐదు రకాల నోట్ పుస్తకాలు, పెన్సిల్ బాక్స్ సెట్‌లు,భోజన ప్లేట్లు పంపిణీ చేయడం జరిగింది.ఈ వస్తువుల మొత్తం విలువ సుమారు 8 లక్షల రూపాయలు గా ఉంది.ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధి ఘంటశాల కరీముల్లా మాట్లాడుతూ, అమెరికాలో నివసిస్తున్న తెలుగు సమాజం భారతదేశంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల విద్యా అభివృద్ధి కోసం ఎల్లప్పుడూ సహాయసహకారాలు అందిస్తుందని తెలిపారు.కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు, హైస్కూల్ మరియు ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మాచర్ల పోలీస్ స్టేషన్‌పై బాలికలకు అవగాహన

### పోలీస్ వ్యవస్థపై అవగాహన కల్పించిన పట్టణ ఎస్సై కృష్ణ



**మాచర్ల లక్ష్యం న్యూస్:**

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసు వ్యవస్థ, బాలల హక్కులపై స్థానిక పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ స్టేషన్ పనితీరు, విధి విధానాలు, చట్టాలపై అవగాహన కల్పించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పట్టణ పోలీస్ స్టేషన్ ఎస్సై కృష్ణ, పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థినులకు పోలీస్ స్టేషన్ గురించి వివరించారు. ముఖ్యంగా బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ వంటి అంశాలపై వారికి పాలు వంశాల గురించి, చట్టపరమైన అంశాలను తెలియజేశారు.మహిళలు, బాలికల రక్షణ కోసం ఏర్పాటు చేసిన చట్టాలపై, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఎస్సై కృష్ణ అవగాహన కల్పించారు. సమస్యలు ఎదురైనప్పుడు ధైర్యంగా పోలీసులను ఆశ్రయించాలని, డయల్ 100, 112 సేవలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థినులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆయేషా సుల్తాన్, సిబ్బంది పాల్గొన్నారు

## మొంథా విలయం రైతాంగాన్ని కోలుకోలేని విధంగా దెబ్బతీసింది : మాజీమంత్రి ప్రత్తిపాటి









- నియోజకవర్గంలో వందల ఎకరాల్లో పత్తి, మిరప, ఉద్యానపంటలు దెబ్బతిన్నాయి.
- కేంద్రం మానవతా ధృక్పథంతో సగమైనా పెట్టుబడిసాయం అందించి ఆదుకోవాలని విజ్ఞప్తి.
- చిలకలూరిపేట, నాదెండ్ల మండలాల్లో నీటమునిగిన పొలాలు పరిశీలించి, రైతులతో మాట్లాడి నష్ట తీవ్రతను తెలుసుకున్న శాసనసభ్యులు ప్రత్తిపాటి
- అమీన్ సాహెబ్ పాలెంలో తుపాను బాధితులకు ఒక్కొక్కరికి రూ.3వేల విలువైన బియ్యం, నిత్యావసరాలు అందించిన ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 30 లక్ష్యం న్యూస్**

మొంథా పెను విపత్తుతో రాష్ట్ర రైతాంగం కోలుకోలేని విధంగా నష్టపోయిందని, సమస్యను గుర్తించి, మానవవతా ధృక్పథంలో కేంద్రప్రభుత్వం తక్షణం ఆదుకుంటేనే రాష్ట్రంలో సాగు బాగుపడుతుందని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం ఆయన నియోజకవర్గంలో నీటమునిగిన పంట పొలాలను పరిశీలించి, అన్నదాతలతో మాట్లాడి వారి బాధలు తెలుసుకున్నారు. చిలకలూరిపేట మండలం కోమటినేనివారిపాలెం, నాదెండ్ల మండలం ఎండుగుంపాలెం, ఇర్లపాడు గ్రామాల్లో వరదపాలైన పైర్లను పరిశీలించారు. అనంతరం అమీన్ సాహెబ్ పాలెంలో తుపాను బాధితులకు ఒక్కొక్కరికి రూ.3వేల విలువైన బియ్యం, నిత్యావసరాలు అందించి మీడియాతో మాట్లాడారు.

### కేంద్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడిలో సగం అందిస్తేనే రైతులు కోలుకుంటారు.

రాష్ట్రవ్యాప్తంగా మొంథా తుపానుతో నష్టపోయిన రైతాంగాన్ని కేంద్రమే ఆదుకోవాలని, పెట్టిన పెట్టుబడిలో సగమైనా రైతుకు అందిస్తేనే వ్యవసాయం నిలుస్తుందని ప్రత్తిపాటి తెలిపారు. రైతులు మరలా సాగుదిశగా ఆలోచనచేసేలా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ లు కేంద్రాన్ని సంప్రదించి అన్నదాతలకు న్యాయం జరిగేలా చూడాలన్నారు. వందలఎకరాల్లో పంటలు నీటముని గాయని, అవి బతుకుతాయనే నమ్మకం రైతులకు లేదన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో దెబ్బతిన్న రోడ్లు, కల్వర్టులు, డ్రైనేజ్ లు.. బ్రిడ్జిలు, ఇతర సామాజిక భవనాల నిర్మాణానికి కూడా కేంద్రం సరిపడా నిధులు అందిస్తేనే జరిగిన నష్టం నుంచి ప్రజలు త్వరగా కోలుకుంటారని ప్రత్తిపాటి తెలిపారు.

### గత ప్రభుత్వం వాగుల్లో పూడిక తీయకపోవడంతో వరద నీరు పొలాలు. జనావాసాల్ని ముంచేసింది

మొంథా ప్రభావం రైతులకు కన్నీళ్లు మిగిల్చిందని, ఆరుగాలం శ్రమించిన అన్నదాతను తుపాను ఈ విధంగా దెబ్బతీయడం బాధాకరమని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గ వ్యాప్తంగా గతంలో ఎన్నడూ లేని విధంగా 22 సెం.మీ వర్షపాతం నమోదైందని, దాంతో వరద నీటి ప్రవాహం పొలాలు, జనావాసాల్ని ముంచేసిందన్నారు. ప్రధాన వాగులైన కుప్పగంజి, ఓగేరులో పూడిక, తూటికాడ, గుర్రపుడెక్క అడ్డుగా ఉండటంతో వరదనీటికి అడ్డంకి ఏర్పడి ప్రజలకు, పంటలకు నష్టం చేకూర్చిందన్నారు. గత ప్రభుత్వం పట్టణంలో డ్రైనేజ్ వ్యవస్థ పటిష్టతను... వాగుల్లో పూడిక తీతను పూర్తిగా విస్మరించిందని, దాని ఫలితం నేడు ప్రజలకు తీరని నష్టాన్ని కలిగించిందన్నారు. రెండు ప్రధాన వాగుల్లో ప్రవాహానికి అడ్డంకి లేకపోతే వర్షపు నీరు పట్టణంలోని నివాసాలపైకి వచ్చేది కాదని ప్రత్తిపాటి తెలిపారు. సమస్యపై తక్షణమే దృష్టి సారిస్తామని, జరిగిన నష్టాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, భవిష్యత్ లో నష్టం జరగకుండా చూస్తామని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వాగులు, కాలువల్లో పూడిక తీత పనులపై కూడా ప్రభుత్వం దృష్టి పెడితే బాగుంటుందని ఆయన సూచించారు. పొలాల పరిశీలనకు వెళ్లిన ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, తేళ్ల సుబ్బారావు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాగపూర్ణ చంద్రరావు, నియోజకవర్గ తెలుగురైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, గట్టినేని రమేష్, మాలెంపాటి ఉమా, గుర్రం ఉపేంద్ర, రామాంజీ, నాగేశ్వరరావు, హనుమంతు, ఎమ్మార్వో కుటుంబరావు, అగ్రికల్చర్ అధికారులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## నాడు బకాయిలు పెట్టి.. నేడు బుకాయింపులా? : మాజీమంత్రి ప్రత్తిపాటి









- గత ప్రభుత్వం వైద్యరంగంలో పెట్టిన బకాయిల్ని చంద్రబాబు దశలవారీగా చెల్లిస్తున్నారు.
- వైసీపీ హయాంలో వైద్యారోగ్యశాఖను అవినీతి మంత్రి అనారోగ్యశాఖగా మార్చారు.
- దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా చంద్రబాబు సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందిస్తున్నారు
- 23 మంది లబ్ధిదారులకు రూ.23.82 లక్షల విలువైన సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీమంత్రి ప్రత్తిపాటి.

**చిలకలూరిపేట అక్టోబర్ 30 లక్ష్యం న్యూస్**

ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం.ఆర్.ఎఫ్) అందించడంలో ప్రభుత్వం ఉదారంగా వ్యవహరిస్తోందని, దేశంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా చంద్రబాబు ఇప్పటికే ప్రతి నియోజకవర్గానికి రూ.10కోట్లకుపైగా సాయం అర్హులకు అందించారని ప్రత్తిపాటి చెప్పారు. నియోజకవర్గంలో ప్రతివారం 30 నుంచి 40 మందికి సీఎం.ఆర్.ఎఫ్ సాయం అందిస్తున్నట్టు ఆయన చెప్పారు. గురువారం స్థానిక క్యాంపు కార్యాలయంలో 29 మంది లబ్ధిదారులకు రూ.రూ.23.82 లక్షల విలువైన చెక్కుల్ని స్వయంగా అందించిన అనంతరం ప్రత్తిపాటి మీడియాతో మాట్లాడారు.

### ఆరోగ్యశాఖ మంత్రి అవినీతికి ప్రాధాన్యమిచ్చి వైద్యారోగ్య శాఖను అనారోగ్యశాఖగా మార్చారు

గత ప్రభుత్వం ఆరోగ్యశ్రీ బకాయిలు పెట్టడంతో పాటు.. సీఎం.ఆర్.ఎఫ్ సాయాన్ని అరకొరగా, కేవలం మొక్కుబడిగానే పేదలకు అందించిందన్న ప్రత్తిపాటి.. నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహించిన ఆరోగ్య శాఖ మంత్రి అవినీతికి ప్రాధాన్యమివ్వడంతో వైద్యారోగ్యశాఖ అనారోగ్యశాఖగా మారిందని ప్రత్తిపాటి తెలిపారు. చివరకు అపాయింట్ మెంట్లకు కూడా డబ్బులు తీసుకున్న అవినీతిపరులు సిగ్గులేకుండా నేడు కూటమిప్రభుత్వంపై విమర్శలు చేస్తుంటే ప్రజలు ఛీకొడుతున్నారన్నారు. చంద్రబాబుపై, కూటమిప్రభుత్వంపై విమర్శలు చేసే నైతిక అర్హత గత పాలకులకు, అవినీతిపరులకు లేదని ప్రత్తిపాటి తేల్చిచెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు బకాయిలు పెట్టి.. నేడు ఏ ముఖం పెట్టుకొని బుకాయిస్తున్నారని ప్రత్తిపాటి ప్రశ్నించారు. వైద్య సిబ్బంది.. కార్పొరేట్ ఆసుపత్రులు ధర్నాలు చేయడానికి కారణం గత పాలకుల వైఫల్యాఃలేనన్న ప్రత్తిపాటి..గత ప్రభుత్వ బకాయిల్ని చంద్రబాబు దశలవారీగా చెల్లిస్తూ ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి గుర్రం నాకు పూర్ణచంద్రరావు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అంబటి సోంబాబు, పోపూరి వెంకటరత్తయ్య, పోపూరి రాఘవయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

## పెడన తుఫాన్ బాధితులను తక్షణమే ఆదుకోవాలి

### పెడన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శౌంరి నాగరాజు డిమాండ్

**పెడన అక్టోబర్ 30(లక్ష్యం న్యూస్)**

వేల ఎకరాలు నష్టపోయిన రైతులకు తక్షణమే ఎకరానికి 20 వేలు నష్టపరిహారం ఇవ్వాలి. పెడన నియోజకవర్గం లో 6000 కు పైగా చేనేత మగ్గాలు తుఫాన్ కారణంగా నష్టపోయాయి తక్షణమే మగ్గనకి 10 వేలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలి .పెడన నియోజకవర్గాన్ని ఇటీవల విపరీతంగా ప్రభావితం చేసిన "మోన్థా" తుఫాన్ కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పెడన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ శౌంఠి నాగరాజు గారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. తుఫాన్ వల్ల వేల ఎకరాల పంటలు నాశనమవగా, రైతులు కష్టపడి పండించిన పంటలు నీటమునిగి పోయాయని ఆయన తెలిపారు. "రైతులు రాత్రింబగళ్లు కష్టపడి పండించిన పంటలు ఒక్క రాత్రిలోనే వర్షపు ప్రవాహాలకు బలైపోయాయి. ప్రభుత్వం వెంటనే స్పందించి ప్రతి ఎకరాకు కనీసం 20,000/- నష్టపరిహారం ప్రకటించి రైతులను ఆదుకోవాలి" అని నాగరాజు గారు డిమాండ్ చేశారు.అదేవిధంగా పెడన నియోజకవర్గంలో 6000 పైగా చేనేత మగ్గాలు తుఫాన్ కారణంగా నష్టపోయినట్టు పేర్కొన్నారు. "చేనేత కుటుంబాలు తమ మగ్గాలు, వస్త్రాలు పూర్తిగా ధ్వంసమై నిరాశ్రయులయ్యారు. వారి జీవితాధారం పూర్తిగా దెబ్బతింది. ప్రభుత్వం ప్రతి మగ్గానికి కనీసం 10,000/- ఆర్థిక సహాయం వెంటనే అందించి, వారికి నిత్యావసర సరుకులు అందించాలని కోరుతున్నాం" అని ఆయన అన్నారు.శౌంఠి నాగరాజు గారు మాట్లాడుతూ, పునరావాస కేంద్రాలలో ఉన్న ప్రజల పరిస్థితి కూడా దారుణంగా ఉందని, చాలా కుటుంబాలు తినడానికి ఆహారం లేక, పిల్లలతో ఇబ్బందులు పడుతున్నాయని విచారం వ్యక్తం చేశారు. "ప్రతి కుటుంబానికి 10,000 /- నగదు సహాయం తక్షణం ఇవ్వడంతో పాటు, వచ్చే 10 రోజులపాటు ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు నిత్యవసర సరుకులు ప్రభుత్వం పంపిణీ చేయాలి" అని ఆయన హితవు పలికారు.అలాగే ఆయన ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం తక్షణ చర్యలు తీసుకుని పెడన నియోజకవర్గంలోని ప్రతి బాధితుడి ఇంటికి చేరి సహాయం



అందించాలని కోరారు. "ఇది రాజకీయాల సమయం కాదు ం ఇది ప్రజల జీవితాల కోసం పోరాడే సమయం" అని నాగరాజు గారు స్పష్టం చేశారు. ఆయన పెడన కాంగ్రెస్ శ్రేణులను ఆదేశిస్తూ, ప్రతి గ్రామంలో తుఫాన్ బాధితుల వివరాలు సేకరించి, పార్టీ తరఫున సహాయక కార్యక్రమాలు ప్రారంభించాల్సిందిగా సూచించారు.

## పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా పోలీస్ సిబ్బందికి వ్యాస రచన పోటీలు







**నరసరావుపేట అక్టోబర్ 30 (లక్ష్యం న్యూస్)::**
పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు ఐపీఎస్ ఆదేశాల మేరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ రోజు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్ నందు పోలీసు సిబ్బందికి మరియు జిల్లా లోని పాఠశాలల నందు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. జిల్లాలోని ఎ.ఆర్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోలీస్ సిబ్బందికి ప్రస్తుత కాలంలో పోలీసు వ్యవస్థలో సాంకేతికత పరిజ్ఞానాల పాత్ర అనే అంశంపై పోలీసు సిబ్బందికి మరియు స్త్రీలు మరియు పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించడం లో విద్యార్థుల పాత్ర అనే అంశం పై విద్యార్థులకు వ్యాసరచన నిర్వహించారు.పోలీసు సిబ్బందిలో మరియు విద్యార్థులలో సృజనాత్మకత, ఆలోచనా శక్తిని వెలికితీయడం, మరియు ఆధునిక పోలీసింగ్ పట్ల అవగాహన పెంపొందించడానికి ఇలాంటి కార్యక్రమాలు తోడ్పడుతాయి అని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా పోలీసు సిబ్బందిలో మరియు విద్యార్థులలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై అవగాహన పెంపొందించడం, ఆధునిక పోలీసింగ్ లో సాంకేతికత ప్రాధాన్యతను గుర్తించడం ప్రధాన లక్ష్యంగా ఉంటుంది.
పోలీసు సిబ్బంది మరియు విద్యార్థులు ఈ పోటీలలో చురుకుగా పాల్గొని తమ ఆలోచనలు, అభిప్రాయాలను వ్యక్తపరిచారు. ఈ పోటీలలో మంచి ప్రతిభ కనబర్చిన సిబ్బందికి మరియు స్కూల్ పిల్లలకు జిల్లా పోలీసు శాఖ తరఫున ప్రశంసా పత్రాలు మరియు బహుమతులు అందజేయనున్నారు. ఈ పోటీలను ఏ ఆర్ డి ఎస్ పి జి.మహాత్మా గాంధీ రెడ్డి,అడ్మిన్ ఆర్ఐ ఎం. రాజా, ఎంటి ఆర్ఐ ఎస్. కృష్ణ, ఏఎన్ఎస్ ఆర్ఐ వై.యువరాజ్, మరియు పోలీసు అధికారులు పర్యవేక్షించారు.

# ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యం

## రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత





**మంగళగిరి అక్టోబర్ 30 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
అన్ని రంగాల్లో ఆర్యవైశ్యుల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్ ఆధ్వర్యంలో వరల్డ్ ఆర్యవైశ్య మహాసభ సంఘం, ఏపీ ఆర్యవైశ్య మహాసభ, ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి, వాసవీ ఫౌండేషన్, ఐవీఎఫ్ ప్రతినిధులు ప్రతినిధులు గురువారం కలిశారు. రాష్ట్రంలోని వైశ్యులను ఆర్య, శెట్టి, గుప్త, కోమటి, వేగిన, బుక్క, జనపశెట్టి అనే పేర్లతో సంభోదిస్తున్నారని, వారందరినీ ఆర్యవైశ్యులుగా ప్రభుత్వం గుర్తిస్తూ చర్యలు తీసుకోవాలని కోరుతూ మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఆర్యవైశ్యుల అభివృద్ధికి ఆది నుంచి సీఎం చంద్రబాబునాయుడు పెద్దపీట వేస్తున్నారన్నారు. ఆర్థికంగానూ, రాజకీయంగానూ అభివృద్ధి చెందేలా ప్రాధాన్యమిస్తున్నారన్నారు. రాష్ట్రంలో ఆర్యవైశ్యుల కార్పొరేషన్ ను ఏర్పాటు చేసిన ఘనత సీఎం చంద్రబాబుదేనన్నారు. 2018-19లో ఆర్యవైశ్యుల అభివృద్ధికి సీఎం చంద్రబాబు రూ.30 కోట్లు కేటాయించిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. అన్ని కులాల మాదిరిగానే ఆర్యవైశ్యుల్లోనూ పేదలున్నారని, అటువంటి వారిని గుర్తించి ఆర్థికంగా అభివృద్ధే చెందేలా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందులో భాగంగానే ఏపీ బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మాదిరిగా ఆర్యవైశ్యులకు ఆర్థిక భరోసా కల్పించడానికి సహకార క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశించారన్నారు. త్వరలోనే ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేయబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించిన విధివిధానాలను రూపొందిస్తున్నామన్నారు. ఏపీ ఆర్యవైశ్య కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా ఆర్యవైశ్యులకు రుణ సదుపాయం కల్పించి వారు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అయిదేళ్ల జగన్ పాలనలో ఆర్యవైశ్యులకు ఎటువంటి మేలు చేయలేదన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఆర్యవైశ్యులు కీలక పాత్ర పోషిస్తున్నారని మంత్రి కొనియాడారు. ఆర్థిక రంగంలో, వ్యాపారాల నిర్వహణలో ఆర్యవైశ్యులు కీలకమని, తమ వ్యాపారాల నిర్వహణతో ఎందరికో ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ఎంఎస్ఎంఈల ద్వారా ఇంటికో వ్యాపార వేత్తను తయారు చేసేలా సీఎం చంద్రబాబు ప్రణాళికలు సిద్ధంచేశారన్నారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల ఏర్పాటులో ఆర్యవైశ్యులకు పెద్దపీట వేయబోతున్నామన్నారు.

### అమ్మవారి పేరుతో వాసవీ పెనుగొండగా నామకరణం

అమరావతిలో పొట్టి శ్రీరాముల స్మారక స్మృతివనం ఏర్పాటుకు 6.8 ఎకరాల కేటాయించారని మంత్రి సవిత తెలిపారు. ఇటీవల ఆర్యవైశ్యుల కులదైవం కన్యకాపరమేశ్వరి అమ్మవారికి ఆత్మార్పణ దినోత్సవం రోజున ప్రభుత్వ తరఫున అధికారికంగా పట్టు వస్త్రాల సమర్పించారన్నారు. కన్యకాపరమేశ్వరి అమ్మవారు జన్మించిన పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ గ్రామానికి వాసవీ పెనుగొండ గ్రామంగా త్వరలో పేరు మార్చనున్నామని, ఈ మేరకు త్వరలో జీవో రానుందని తెలిపారు. దామాషా ప్రకారం ఆర్యవైశ్యులకు పదవుల కేటాయిస్తున్నామన్నారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ద్వారా స్వయం ఉపాధి రుణాలు అందజేయబోతున్నామన్నారు.

### ఆర్యవైశ్యులుగా గుర్తించేలా కృషి

వివిధ పేర్లతో సంభోదిస్తున్న ఆర్యవైశ్యులను ఒకే గొడుగు తీసుకొచ్చే ఆలోచన చేస్తున్నామని, ఇదే విషయం ఇప్పటికే సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని మంత్రి సవిత వెల్లడించారు. ఆర్య, శెట్టి, గుప్త, కోమటి, వేగిన, బుక్క, జనపశెట్టి...ఇలా వివిధ పేర్లతో పిలుస్తున్న వైశ్యులందరినీ ఆర్యవైశ్యులుగా గుర్తిస్తూ చర్యలు తీసుకునేలా కృషి చేస్తానని మంత్రి సవిత హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మొంథా తుఫాన్ తో భారీ నష్ట కలుగుకుండా సీఎం చంద్రబాబునాయుడు, అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలను ఆర్యవైశ్య సంఘాలు ప్రతినిధులు కొనియాడారు. అనంతరం మంత్రి సవితను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్, భగవాన్ నారాయణ, చిన్ని రామసత్యనారాయణ, కె.రజనీ, తల్లం సత్యనారాయణ, వీవీకే నర్సింహారావు, కోనా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కారుచోల గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

**యడ్లపాడు అక్టోబర్ 30 లక్ష్యం న్యూస్**
మండలంలోని కారుచోల గ్రామంలో పల్నాడు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పౌర హక్కుల దినోత్సవాన్ని గ్రామ వీఆర్వో కేఏ చారి ఆధ్వర్యంలో ఎస్సీ కాలనీలో నిర్వహించరు. ఈ కార్యక్రమానికి తాసిల్దార్ జె విజయశ్రీ ముఖ్య అతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ పౌరుల యొక్క హక్కులకు సంబంధించి అవగాహన కల్పించరు. అదేవిధంగా చట్టాల రూపకల్పన చట్టాలను సమర్థవంతంగా ఉపయోగించుకునే విధానం తదితరు అంశాల గురించి రాజ్యాంగం గురించి ప్రజలకు సావధానంగా తెలియజేశారు. అదేవిధంగా హాజరైన ప్రజలకు ఉన్నటువంటి వివిధ సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట సోషల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఏఎస్ డబ్ల్యు ఓ ఏ. సంతోష్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ రాణమ్మ, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సుబ్బారావు , ఏఎస్ఐ ఇస్మాయిలు



, గ్రామ పెద్దలు వెంకటకోటయ్య, సయ్యద్ సద్దాం మున్నాఫ్, బోడా , గౌస్,ప్రజలు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ కులములకు



చెందిన యువత, సచివాలయం సిబ్బంది పాల్గొనికార్యక్రమాన్ని విజయవంతం చేశారు. జరిగింది.

## వరద బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

**-శాశ్వత గృహ నిర్మాణానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుంది**
**-బాధితులకు శాశ్వత గృహ నిర్మాణాలు చేపడుతామని హామీ ఇచ్చిన శాసనసభ్యులు కన్నా....**

**ముప్పాళ్ళ,అక్టోబర్ 30(లక్ష్యం న్యూస్):**
ముప్పాళ్ల మండలం గోళ్ళపాడు గ్రామం నందు తూఫాన్ బాధితులకు పునరావసకేంద్రం దగ్గర నిత్యవసర సరుకులు మరియు ప్రభుత్వం ప్రకటించిన ఆర్థిక సహాయన్ని బాధితులకు అంద చేసిన శాసనసభ్యులు కన్నా లక్ష్మీనారాయణ.బాధితుల వద్దకు స్వయంగా వెళ్లి ఉచిత నిత్యావసర సరుకులు సరఫరా చేసిన సత్తెనపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు కన్నా లక్ష్మి నారాయణ.తుఫాన్ బాధితులకు ప్రతీ ఇంటికి ఉచిత నిత్యవసర సరుకుల సరఫరా చేశారు.
బియ్యం - 25 కేజీ,నూనె - 1 లీటరు,పంచదార - 1 కేజీ,కందిపప్పు - 1 కేజీ,ఉల్లిపాయలు - 1కేజీ,ఆలుగడ్డ -1 కేజీ.ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో వున్న రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, గ్రామ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..



మాట్లాడుతున్న శాసనసభ్యులు కన్నా.







## రంగిశెట్టి రవికి నివాళులర్పించిన సిపిఐ నాయకులు





**మంగళగిరి అక్టోబర్ 30 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
కొత్తపేటకు చెందిన సిపిఐ మాజీ నాయకులు రంగిశెట్టి కోటేశ్వరరావు తనయుడు సుప్రీం కోర్ట్ న్యాయవాది రంగిశెట్టి రవి మంగళవారం ఢిల్లీలో మృతి చెందారు. ఆయన భౌతిక కాయాన్ని మంగళగిరి కొత్తపేటలో గల వారి నివాసానికి గురువారం తీసుకువచ్చారు. ఈ సందర్భంగా రంగిశెట్టి రవి భౌతిక కాయానికి జాతీయ సిపిఐ కౌన్సిల్ సభ్యులు ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రాష్ట్ర సిపిఐ నాయకులు జంగాల అజయ్ కుమార్ పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యదర్శి కోట మాల్యాద్రి, సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు,నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, పట్టణ కార్యదర్శి అన్నవరపు ప్రభాకర్, మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి పత్తేవరపు వెంకట శివ ప్రసాద్,సిపిఐ 17వ వార్డు శాఖ కార్యదర్శి గండికోట దుర్గారావు, నూతలపాటి వెంకటేశ్వరరావు తదితరులు నివాళులర్పించారు.

## తుఫాన్ దెబ్బకు తమలపాకు పంట నష్టం

### ప్రభుత్వం ఆదుకుంటుందని జవ్వాది కిరణ్ చంద్ హామీ









**మంగళగిరి అక్టోబర్ 30 ( లక్ష్యం న్యూస్ ప్రతినిధి)**
ఇటీవలి తుఫాన్ బీభత్సం కారణంగా మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామం నుండి నూతక్కి వెళ్లే మార్గమధ్యంలోని తమలపాకు పొలం (6.30 ఎకరాలు) తీవ్రంగా దెబ్బతింది. ఈ పొలంలో సుమారు 50 కుటుంబాలు తమలపాకు సాగు ద్వారా జీవనం సాగిస్తున్నాయి. గాలివానలు, భారీ వర్షాల కారణంగా పంట పూర్తిగా నష్టపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు గత 20 సంవత్సరాలుగా తమలపాకు సాగు చేస్తున్నప్పటికీ ఇంత భారీ నష్టం ఎప్పుడూ చూడలేదని తెలిపారు. పంట నష్టంతో ఆదాయ మార్గం పూర్తిగా మూసుకుపోవడంతో కుటుంబాల ఆర్థిక పరిస్థితి దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ పరిస్థితిని గమనించిన మంగళగిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ గురువారం నాడు నష్టపోయిన పొలాలను సందర్శించి రైతులను పరామర్శించారు. పంట నష్టాన్ని ప్రత్యక్షంగా గమనించిన ఆయన మాట్లాడుతూ, “రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మంత్రి నారా లోకేష్ సారధ్యంలో కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా నష్టపోయిన రైతులను ఆదుకుంటుంది” అని తెలిపారు.తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టాలపై పూర్తి స్థాయిలో అంచనా వేయించి, రైతులకు తగిన నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని జవ్వాది కిరణ్ స్పష్టం చేశారు.తమలపాకు పొలం సందర్శించిన వారిలో మాదల రమేష్ బాబు, జనసేన నాయకులు చింతల ఏడుకొండలు,రైతులు ఉన్నారు.

## వర్షానికి మినుము పంటల కి నష్టం




**పెదకాకాని, అక్టోబర్ 30. లక్ష్యం న్యూస్ :**
పెదకాకాని మండల పరిధిలోని వివిధ గ్రామాలలో బుధవారం కురిసిన వర్షానికి మినుము పంటలు దెబ్బతిన్నాయని స్థానిక మండల వ్యవసాయ అధికారి, ఏఈఈ ఇరిగేషన్ చందన తెలిపారు. గురువారం ఉదయం మండల గ్రామాలలో మినుము పంటలను సందర్శించి పరిశీలించారు. పెదకాకాని మండలం గ్రామంలోని మొత్తం 1050 ఎకరాలు మినుము పంటను సాగు చేయరా సుమారు ఈ ఎకరాల మినుము పంట ముంపకు గురైనట్టు తెలిపారు. ఈ సందర్భంగా పెదకాకాని రైతులు ఏఈఈ ఇరిగేషన్ చందనకు గుంటూరు ఛానల్ నుంచి వెళ్ళు డ్రైనేజీ మూసుకుపోయినట్టు తెలిపారు. కావున వీటిని సత్వరమే మరమ్మత్తులు చేయించాలని కోరారు. రాబోవు ఎండాకాలంలో వీటిని మరమ్మత్తులు చేయించగలమని హామీ ఇచ్చారు. ఈ ముంపుకు గురైన మినుము పంట జాబితాను ప్రభుత్వానికి నివేదికను పంపుతామని స్థానిక వ్యవసాయ అధికారి తెలిపారు.ఈ కార్యక్రమంలో పెండ్యాల శ్రీకాంత్, ఉల్లం శ్రీనివాసరావు, నన్నపనేని వెంకటేశ్వరరావు, గడ్డేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO